
RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 45, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 17 - మే - 2026 , వెల రూ.5/-



## 16 నెలల్లో 16 విజయాలు

- విజయాల స్ఫూర్తితో మరింత కష్టపడి పనిచేయాలి
- 16 నెలలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలతోనే విజయాలు సాధ్యమయ్యాయి
- వర్చువల్ సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు సూచన
- జిల్లాస్థాయిలోనూ ఆన్‌లైన్ సమీక్షలు: సీఎం
- పంచాయతీలకు అవార్డులపై అభినందన
- డంపింగ్ యార్డుల్లో జూన్ కల్లా 100% వ్యర్థాల తొలగింపు

# తప్పు చేస్తే ఎవరికీ మినహాయింపులు ఉండవు

## 2034 తరువాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్తా ...

- ★ అప్పటి వరకు తెలంగాణకు సీఎంగా ఇక్కడే ఉంటా
- ★ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- ★ బండి సంజయ్ తక్షణమే కుమారుడిని అప్పగించాలి
- ★ మోదీ మాటల్లో వేరే అర్థాలేమీ లేవు



హైదరాబాద్: 'కుమారుడి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తీరు నైతికంగా తప్పు. నేరారోపణలు రాగానే భారత హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు పారిపోవడం సరికాదు. తనయుడి తప్పిదంతో ఆయనకు తలవంపులు వచ్చాయి. తక్షణమే అతడిని అప్పగించాలి. మిగతా..2లో

## పార్టీలో ఉండాలనుకునే వారు ఉండొచ్చు.. వద్దనుకుంటే వెళ్ళవచ్చు: మమతా బెనర్జీ



- టీఎంసీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులతో మమతా బెనర్జీ భేటీ
- పార్టీ తిరిగి పుంజుకుంటుందని మమతా బెనర్జీ ధీమా
- టీఎంసీ ఎప్పటికీ తలవంచదన్న మమతా బెనర్జీ



## నెదర్లాండ్స్‌లో ప్రధాని మోదీకి ఘన స్వాగతం..

- ఆయన రాక తమకు గర్వకారణమన్న ప్రవాసులు
- ప్రధానిని చూసేందుకు భారీగా తరలివచ్చి ఆనందం వ్యక్తం చేసిన ప్రవాసులు
- ప్రవాసుల స్వాగతం అద్భుతమంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రధాని మోదీ
- డచ్ ప్రధాని, రాజు, రాణితో మోదీ అధికారికంగా సమావేశం కానున్నారు
- ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యం

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా శనివారం హేగ్ నగరానికి చేరుకున్నారు. అక్కడ జరగనున్న ఒక కమ్యూనిటీ మిగతా..2లో

# గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోంది

## పెట్రో ధరల పెంపు.. కేంద్రంపై రేవంత్ ఫైర్

- ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరింది'
- మోదీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది
- యువత ఉపాధికి గ్యారెంటీ లేకుండా పోయింది
- 'పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమాత్రం సమర్థనీయం కాదు
- ఆత్మ నిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప ఫలితాలు తెచ్చిన పాలసీ కాదు




హైదరాబాద్: దేశంలో పెట్రో ధరల పెంపుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని మండిపడ్డారు. అలాగే, యువత ఉపాధికి గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తాజాగా పెట్రో ధరల పెంపుపై స్పందించారు. ఈ సందర్భంగా రేవంత్..'పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమాత్రం సమర్థనీయం కాదు. మిగతా..2లో



## ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ క్రేజ్.. అలా చేస్తే మీ కష్టార్జితం గల్లంతేనన్న సీపీ సజ్జనార్!

- హైదరాబాద్ ఐపీఎల్ మ్యాచ్ టికెట్లకు భారీ డిమాండ్
- నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లతో సైబర్ నేరగాళ్ల మోసాలు
- అప్రమత్తంగా ఉండాలంటూ సీపీ సజ్జనార్ హెచ్చరిక
- అధికారిక యాప్ ద్వారానే టికెట్లు కొనాలని సూచన
- మోసాలపై ఫిర్యాదుకు 1930 నంబర్‌కు కాల్ చేయాలి




## హైదరాబాద్ లో భూముల విలువను పెచబోతునా: పొంగులేటి శీనివాస్ రెడి

- శాసీయ పదతిలో భూముల మారెట్ విలువను సవరిచబోతునామన పొంగులేటి
- కొని పాతాలో మారెట్ విలువ కనీస రూ. 15 లక్షల వరకు పెరిగే అవకాశ
- రిగ్ రోడు పరిధిలోని పాతాలు పామాణికగా ధరల పెపు

హైదరాబాద్: తెలగాణలో భూముల మారెట్ విలువ (రిజిసేషన్ ధరల) పెపుదలపై రాష రెవెనూ శాఖ మతి పొగులేటి శీనివాస్ రెడి కీలక అప్‌డేట్ ఇచారు. మిగతా..2లో

## ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు రావాలి



అమరావతి: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరు ద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర', పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి

### కూటమి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్

- రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ప్రశ్న
- ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం సంపద సృష్టి అని ఎలా పిలుస్తుందన్న జగన్



అమరావతి: కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ మిగతా..2లో

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

## నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి

- ప్రధాని మోదీకి కవిత లేఖ
- ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ
- కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం
- హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ




హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు మిగతా..2లో

## సీఎం కుర్చీపై తెల్ల టవల్ తొలగించిన విజయ్!

అధికారిక కుర్చీపై తెల్ల టవల్ తొలగించిన సీఎం విజయ్



- వలసవాద వీఐపీ సంస్కృతికి ముగింపు పలికిన వైనం
- క్లైమేట్ యాక్టివిస్ట్ సోషల్ మీడియా పోస్ట్ తర్వాత ఈ మార్పు
- ప్రభుత్వ విధానాలపై కాకుండా సంకేతాలపై చర్చ
- విజయ్ చర్యపై ప్రజల నుంచి మిశ్రమ స్పందన

## విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా.. సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది

- నెదర్లాండ్స్ లోని ది హేగ్ లో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మోదీ
- ఆర్థిక, సాంకేతిక రంగాలలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య
- సెమీకండక్టర్ల తయారీ రంగంలో వేగంగా ముందడుగు వేస్తున్నామన్న ప్రధాని



ఢిల్లీ: భారతదేశం ప్రస్తుతం ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా 'ది హేగ్' నగరంలో ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. మిగతా..2లో

## తాళ్ళ రామడుగు సీతారామచంద్రస్వామి ఆలయంలో
# ఘనంగా అన్నప్రసాద వితరణ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి రాజు) స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది. ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే నిత్య అన్నప్రసాద (అన్నసత్రం) కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్వామివారిని దర్శించుకున్న అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, క్రమశిక్షణతో కూడిన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సేవలో పాల్గొన్న ప్రముఖులు:నక్క రాజేందర్ (ఆలయ కమిటీ కోశాధికారి)కుందేళ్ల శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి)పెండ్లి రాజేశ్వర్ (ఉపాధ్యక్షులు)కరేగాం కనకవ్వ (సేవకురాలు)బీరయ్యనిమ్మల సాయిలుఆలయ కమిటీ సభ్యుల మాట:"స్వామివారి కృపతో ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోంది. భక్తుల ఆకలి తీర్చడమే పరమార్థంగా భావించి ఈ సేవ చేస్తున్నాము. ఈ సేవలో భాగస్వాములవుతున్న భక్తులకు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు."ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కుండే వెంకటేష్‌కి
# శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం ఘన సన్మానం

**నూతనంగా బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శిగా**

**ఎన్నికైన కుండే వెంకటేష్ కి శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం**




( నేటి శుభోదయ మహేశ్వరం మే 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. నూతనంగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కుండే వెంకటేష్ కి శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.. సంఘం నాయకులు... మాట్లాడుతూ గ్రామానికి చెందిన కుండే వెంకటేష్ పెద్దపులి నాగారం గ్రామంలో సర్పంచ్ గా ఎంపిటిసి మరియు మండల్ ఎంపీపీగా అలాగే బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా కొనసాగి అనంతరం బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శిగా ఏకగ్రీవమైనందుకు. ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి సేవలు ప్రజలకు మరెన్నో అందజేయాలని ఇంకా మంచి పదవులు పొందాలని గ్రామానికే ఆదర్శంగా నిలిచినందుకుగాను శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో.. ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

# మహేశ్వరం పరిధిలో వ్యక్తి అదృశ్యం



( నేటి శుభోదయ మహేశ్వరం మే 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పలపల్లి రవీందర్ రెడ్డి (53) అనే వ్యక్తి కనిపించకుండా పోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, మహేశ్వరం గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి గత కొంతకాలంగా మనస్థాపానికి గురై ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నెల 10.05.2026 సాయంత్రం సుమారు 5:00 గంటల ప్రాంతంలో రవీందర్ రెడ్డి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. రాత్రి 10:00 గంటలైనా ఆయన తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అనంతరం ఆయన మొబైల్ ఫోన్‌కు కాల్ చేయగా, ఫోన్ ఇంట్లోనే మరిచిపోయి వెళ్లినట్లు గుర్తించారు.ఆ రోజంతా బంధువులు, స్నేహితుల ఇళ్లలో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం (14.05.2026) రవీందర్ రెడ్డి కుమారుడు ఎప్పలపల్లి ఉదయ్ రెడ్డి (26) మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన వ్యక్తి గుర్తులు:లి పేరు: ఎప్పలపల్లి రవీందర్ రెడ్డి వయస్సు: 53 సంవత్సరాలు వృత్తి: వ్యవసాయం ఎత్తు: 5.6 అడుగులు రూపురేఖలు: తెల్లని రంగు భాష: తెలుగు మాట్లాడగలరు దుస్తులు: చొక్కా మరియు ప్యాంటువిజ్ఞప్తి: పై గుర్తులు గల వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే లేదా సమాచారం తెలిసినా వెంటనే కింది నంబర్లకు సమాచారం ఇవ్వాలని మహేశ్వరం పోలీసులు కోరుతున్నారు.సంప్రదించవలసిన నంబర్లు:ఫిర్యాదుదారుడు ఉదయ్ రెడ్డి: 9885770881 మహేశ్వరం గ్రా: 8712662684 ఇన్‌స్పెక్టర్: 8712662368 ఎస్ఐ: 8712662404

## షేక్ హాజీ బాబా తమ్ముడి
# కూతురు పుట్టినరోజు ఘనంగా వేడుకలు

**మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా తమ్ముడు హెచ్ డీ ఎఫ్ సి బ్యాంకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ షేక్ ఇస్మాయిల్ కూతురు అమీరా ఫాతిమా 5 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అమీరా ఫాతిమా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా కుటుంబ సభ్యులు షేక్ యూసుఫ్. షేక్ యూనుస్. సయ్యద్ వాజిద్. షేక్ సాదిక్. సయ్యద్ రియాజ్. షేక్ సుల్తాన్ మొహిద్దిన్. షేక్ హసన్. స్నేహితుడు షేక్ అబ్దుల్లా. సయ్యద్ నేమత్ అలీ. షేక్ అబ్దుల్ రెహమాన్. షేక్ అబ్దుల్ రహీం. అబ్దులామకారం. మొహమ్మద్ పరాన్. తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
## తెలియజేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 16:) సంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్, జన్మదినం సందర్భంగా.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం.. కేక్ కటింగ్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని. ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## బాధిత కుటుంబాలకు
## కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది = దేప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 16:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన ఆర్కే పురం డివిజన్ సరూర్ నగర్ డివిజన్ మీర్ పేట్ వాస్తవ్యులు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కెఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన మహంకాల్-1 డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు! ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో మహంకాల్-1 పరిధిలో వీరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి. ప్రభుత్వ వైఫల్యం వల్ల హైకోర్టులో కేసు ఉండటం వల్ల వీరు ఇళ్లలోకి ప్రవేశించలేకపోయారు.ప్రజా పాలన ప్రభుత్వంలో 2025లో కోర్టు తుది తీర్పు వెలువరించింది. అనంతరం అధికారులు చేపట్టిన రీ-ఎంక్వైరీలో... మొత్తం లబ్ధిదారుల నుండి అర్హులైన 141 మందిని గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ మరియు హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి నివేదికలు నివేదికలు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇళ్ల కేటాయింపులో ఆలస్యం జరుగుతోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల సమస్యను సావధానంగా విన్న దేప భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అర్హులైన 141 మంది పేద కుటుంబాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని వెంటనే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి, అలాగే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే లబ్ధిదారులందరికీ గృహప్రవేశం కల్పించేలా పూర్తి బాధ్యత తీసుకుంటానని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహంకాల్-1 పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోటల్ టీ 4 యును
## ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడిరాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "టీ 4 యు" హోటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.పట్టణంలోని కొత్త రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట, జాతీయ రహదారి ఎన్ హెచ్-65 పక్కన హోటల్‌ను ఏర్పాటు చేశారు.అబ్దుల్ రజాక్ కుటుంబ సభ్యులు ఆధునిక సౌకర్యాలతో హోటల్‌ను ప్రారంభించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.పులిమామిడి రాజు రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను అధికారికంగా ప్రారంభించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.స్థానిక ప్రజలకు రుచికరమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంఅభినందనీయమని పులిమామిడి రాజు పేర్కొన్నారు.వ్యాపార రంగంలో యువకులు ముందుకు రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు."టీ 4 యు" హోటల్ ప్రారంభోత్సవం సదాశివపేటలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో ఎండి ఫయాజ్, ఎండి నిసార్, అబ్దుల్ రజాక్, ఎండి అబ్దుల్, మోయిన్, ఎండి.ఇంతియాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.


# రాబోయే కాలం కృత్రిమ మేధస్సుదే




ఖమ్మం, నేటి శుభోదయ ::: సాంకేతికత వేగంగా మారిపోతున్న తరుణంలో రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని సీబిఐటి కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి డా.వి.సుదర్శన్ అన్నారు. శనివారం ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల ఆరవ రోజు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "కృత్రిమ మేధస్సు సాధనాలు , వాటి వినియోగం" అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన నిర్వహించిన విస్తృతోపన్యాసంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏ.ఐ ప్రభావ తీరు తెన్నులను విద్యార్థులకు, అధ్యాపకులకు వివరించారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలపై వివరించారు విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని సమాజ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎ.ఎల్.ఎన్. శాస్త్రి, డా శ్రీనివాస్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. సునంద, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. కె. నాగేశ్వరరావు, గణిత విభాగాధిపతి పల్లా శ్రీ నివాస్, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా దానం అన్ని దానములలో ప్రధానమైనదే

**విజ్ఞాన్ లో విద్య యొక్క ఆవశ్యకత పై సెమినార్ లో వక్తలు**




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మానవునికి విజ్ఞానాన్ని ప్రసాదించి సన్మార్గంలో నడిపించేది విద్య అని, విద్యధనం అన్ని ధనములలో ప్రధానమైనదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. స్థానిక ' విజ్ఞాన్ ' విద్యాసంస్థలో 'మానవ జీవితంలో విద్య యొక్క ఆవశ్యకత' అనే అంశం పై శనివారం నిర్వహించిన ప్రత్యేక సెమినార్ లో ఆయన మాట్లాడుతూ విద్యను దొంగలు దొంగిలించలేరని, ప్రభువులు లాక్కొలేరని, సోదరులు పంచుకోలేరని తెలిపారు. ఎంత పంచినా అంతగా వర్ధిల్లుతుందని ఎంత చదివినా భారం అనిపించదని, అందుకే విద్యా ధనం అన్ని ధనములయందు ఉత్తమధనమని వివరించారు.విద్యావంతువల్లసమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశం పురోగమిస్తుందని తెలియజేసారు. విద్యావంతమగు సమాజం కోసం అందరూ తమవంతు కృషి చేయాలనికోరుతూ రాష్ట్రం లో విద్యావారోత్సవాలు జరుగుతున్న సందర్భంలో విజ్ఞాన్ విద్యాసంస్థ యాజమాన్యం ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ తనకు మూడు దశాబ్దాలపాటు ప్రభుత్వరంగంలో సమాజానికి ఉపయోగపడే విద్యనందించే సద్భాగ్యం కలిగిందని, అదే స్ఫూర్తితో విద్యారంగం పట్ల తనకున్న అపారమగు గౌరవం కారణంగా లాభాపేక్ష లేకుండా విలువలతో కూడిన విద్యను అందించే క్రతువులో భాగమై ప్రభుత్వం ప్రకటించే విద్యావిషయక కార్యక్రమాల్లో తమ విద్యాసంస్థను ముందుకు నడుపుతున్నానని తెలియజేసారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థలు ఈ ముగ్గురూ ఈ ఉన్నత లక్ష్య సాధనలో తమ వంతు పాత్ర నిర్వహించడం వల్ల సమాజం తద్వారా దేశం అభివృద్ధి చెందేందుకు మార్గం సుగమమౌతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి నర్సయ్య మాట్లాడుతూ సమాజాభివృద్ధి కి విద్య యొక్క ప్రాధాన్యతను చాణుక్యుడు రాసిన "స్వగృహే పూజ్యతే మూర్ఖ:స్వగ్రామే పూజ్యతే ప్రభు:స్వదేశే పూజ్యతే రాజా విద్వాన్ సర్వత్ర పూజ్యతే "అనే అద్భుతమైన శ్లోకం ద్వారా విద్యయొక్క సార్వజనీనత మరియు ఆవశ్యకతను అర్థవంతంగా వివరిస్తూ రాబోయే విద్యాసంవత్సరంలో అందరూ కలిసి వంద శాతం 'ఎన్రోల్మెంట్ ఌ రిటెన్షన్ ' కై కృషిచేయాలని కోరారు.

## హేమలత కు నివాళులు
## అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటివల మరణించిన సిద్దినేని హేమలత కుటుంబ సభ్యులను శనివారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలో హేమలత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. హేమలత పెద్ద కుమారుడు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్ కు ధైర్యం చెప్పారు. ఆమె మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గ్రామ మాజీ సర్పంచ్ బండి ఉపేందర్, నాయకులు పుచ్చకాయల రామారావు, మాధవరావు ,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బండి సాయి, సిద్దినేని బోసు, సిద్దినేని ఉదయ్ కుమార్, వై వెంకట నారాయణ, ఎం నాగేందర్ తథతరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఖమ్మం లో "ప్రపంచ రక్తపోటు దినోత్సవం"



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు ప్రజలకు ముఖ్య సూచనలను సూచించారు. ప్రతి సంవత్సరం మే 17న "ప్రపంచ రక్తపోటు దినోత్సవం " ను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అధిక రక్తపోటు పై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యం అని, ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, అధిక ఉప్పు వినియోగం, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్ల వలన రక్తపోటు సమస్య వేగంగా పెరుగుతోంది అని పేర్కొన్నారు.జిల్లాలో నిర్వహిస్తున్న అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు 30 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్ష చేయగా,సుమారు 8,00,835 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించగా, వారిలో 79,588 మంది రక్తపోటు, బాధితులను గుర్తించారు. వీరిలో 52,681 మంది ప్రభుత్వ వైద్య సంస్థల్లో చికిత్స పొందుతూ నియంత్రణలో ఉన్నారు. అదేవిధంగా మధుమేహం,కేసులు కూడా గణనీయంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు నిరంతరం తప్పకుండాఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని, సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని కోరడం జరిగింది.రక్తపోటు ను " సైలెంట్ కిల్లర్" అని పిలుస్తారు. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించక పోయినా, నియంత్రణలో లేకపోతే గుండెపోటు, బ్రెయిన్ సంబంధిత, మూత్రపిండ వ్యాధులు వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది అని,అందువల్ల ప్రతి వ్యక్తి కనీసం ఆరు నెలలకు ఒకసారి రక్తపోటు పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం అని పేర్కొన్నారు. ప్రజలు రోజువారీ జీవితంలో తక్కువ ఉప్పు వినియోగించడం, నూనె పదార్థాలు తగ్గించడం, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయడం, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆరోగ్య ఉపకేంద్రాలలో ఉచితంగా బి.పి., దయాబెటిస్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

## దంతల వంశీ కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలో గల ప్రకాష్ నగర్ కు చెందిన దంతల వెంకటప్పయ్య కుమారుడు దంతల వంశీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు దడాల రఘు, కోప్పర నరసింహారావు, కోడి లింగయ్య,పాలడుగు పాపారావు,ఎర్రా అప్పారావు,బాబ్జి, ఫణికృష్ణ, సాగర్,శివ,అశోక్, వెంకటేశ్వర్లు,పోటు శరత్,కుమ్మరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాలో అసరా పెన్షన్ దారులకు లైవ్ నెస్ అథేంటికేషన్ కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: చేయూత పథకం కింద పెన్షన్లు పొందుతున్న లబ్దిదారులకు "లైవ్ నెస్ అథేంటికేషన్" అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. లైవ్ నెస్ అథేంటికేషన్ ద్వారా అసలైన లబ్దిదారులను గుర్తించే ప్రక్రియను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక శాఖ అధికారులు, సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) విభాగాలు చేపట్టనున్నాయి. సామాజిక భద్రతా పించన్లకు లైవ్ అథేంటికేషన్ కొరకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ (ఎఫ్.ఆర్.ఎస్), బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ సాంకేతికతతో ప్రత్యేక మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని 20 మండలాలు (586 గ్రామపంచాయితీలు), 05 మునిసిపాలిటీ ల నుండి 1,76,950 మంది పెన్షన్ తీసుకొనే లబ్దిదారులకు ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ (ఎఫ్.ఆర్.ఎస్), లైవ్ నెస్ అథేశీటికేషన్ ను తీసుకొనుటకు మండల పరిధిలో పంచాయతి కార్యదర్శులు, సెర్ప్ (ఐ.కె.పి) సిబ్బంది, మునిసిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మెప్మా సిబ్బందిని "వెరిఫికేషన్ ఆఫీసర్లు" గా నియమించడం జరిగింది. పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారులు లైవ్ నెస్ అథేంటికేషన్ కు సహకరించి, మరణించిన వారిని పెన్షన్ జాబితా నుండి తొలగించి, వారి స్థానంలో కొత్త పెన్షన్లు జారీ చేయుటకు గాను ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ అంశం నందు ఎటువంటి సందేహాలు ఉన్న సంభందిత మండల కార్యలయమును, జిల్లా స్థాయి లో ఉన్న డి.ఆర్.డి.ఏ కార్యాలయము నందు పెన్షన్ విభాగమును సంప్రదించగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమం నకు పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారులు లైవ్ నెస్ అథేంటికేషన్ కొరకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు .

## దళితరత్న కోటపాటి రుక్మారావు కి ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీఎన్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్స్ పురోగతిలో, సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న దళితరత్న, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ని ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ రుక్మారావు హాస్టల్ విద్యార్థుల అభ్యున్నతి, ఎస్సీ సామాజిక వర్గాల సంక్షేమం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సేవాభావం, నిబద్ధత, సంఘటిత చైతన్యంతో ఆయన కొనసాగిస్తున్న సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఉద్యోగులు సంఘటిత శక్తితోనే తమ హక్కులను సాధించుకోగలరని తెలిపారు. యూనియన్ వ్యవస్థ ఉద్యోగులకు కన్నతల్లి వంటిదని, ప్రతి ఉద్యోగి సంఘం పట్ల ప్రేమాభిమానాలతో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనకు ఘన సన్మానం నిర్వహించిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి.ఈ. రాంబాబు , టీఎన్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం అధ్యక్షులు బి. రమణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఈశ్వర్ బహదూర్, నాయకులు సురేష్, మల్లారెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్ చిర్రా రవి, ఇతర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న గుజ్జర్లపూడి రాంబాబు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడిన గుజ్జర్లపూడి రాంబాబు కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు ఇల్లందు ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ తో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా



కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పనిచేయాలని, వర్గాల కతీతంగా పార్టీని అభివృద్ధి చేయాలని, ఎప్పటికప్పుడు పార్టీ పెద్దల యొక్క సలహాలు సూచనలు స్వీకరించి మీ బాధ్యతను నిర్వహించాలని, సూచించారు. మీరు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు మీ సలహాలు స్వీకరిస్తానని, పార్టీ మనుగడ కోసం కృషి చేస్తానని రాంబాబు తెలిపారు.

## రూ.6.55 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్

**నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు**

**- ఖమ్మం-సూర్యాపేట జిల్లాలో 330 ఎకరాలకు సాగు జలాలు. రైతులను ఒప్పించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించిన అధికారులు**





నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని కట్టుకాచారం లో రూ.6.55 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించిన స్థలం ను రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు శనివారం స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో మండలం లోని కట్టుకాచారం లో పాలేరు ఏటి పై చెక్ డ్యామ్ ను నిర్మించేందుకు రూ.6.55 కోట్ల ను మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం చెక్ డ్యామ్ అవసరమైన స్థలం ను పరిశీలించారు. చెక్ డ్యామ్ కు అవసరమైన స్థలం ను ఎంపిక చేశారు. హద్దులు ఏర్పాటు చేశారు. ఈ చెక్ డ్యామ్ వలన ఖమ్మం జిల...

# ఖమ్మం విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావాలి

**రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా తీర్చిదిద్దాలి- రోటరీ నగర్ విజయ డెయిరీకి మరమ్మతులు - అన్ని హంగులతో ఆధునికరణ - ఖమ్మం జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం విజయ డెయిరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని, రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా నిలిచేలా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రోటరీ నగర్‌లో ఉన్న విజయ డెయిరీ భవనానికి తక్షణ మరమ్మతులు చేపట్టి, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. శనివారంసచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఖమ్మం జిల్లాలో పాల ఉత్పత్తి, సేకరణ, రైతులకు లభించే మద్దతు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

### - ఉమ్మడి రాష్టంలో విజయ డెయిరీ వైభవం



ఉమ్మడి రాష్ట్ర కాలంలో విజయ డెయిరీ రోజుకు పదివేల లీటర్ల పాల సేకరణతో కళకళలాడేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. రైతులకు నమ్మకమైన సంస్థగా నిలిచిన విజయ డెయిరీ మళ్లీ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమకు అపార అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతుల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

### ఖమ్మం డెయిరీ ఆధునీకరణపై మంత్రి దృష్టి

ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సమర్థులైన అధికారులు రైతుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పాల రవాణా మార్గాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాడి పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని అభిప్రాయపడ్డారు.

### మహిళా సాధికారతతో పాడి పరిశ్రమకు బలం

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పాల సేకరణను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. పాడి రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముల్కనూర్ డెయిరీ అభివృద్ధి నమూనాను వివరించగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముల్కనూర్ నమూనాను మించి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### - పాల ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ

జిల్లాలో పశువుల సంఖ్యను పెంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పాల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### - రైతుల విశ్వాసమే విజయ డెయిరీ బలం

మంత్రి ఆలోచనలకు అనుగుణంగా విజయ డెయిరీ ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసిందని చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన పాల సేకరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అత్యంత పారదర్శకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సహకార శాఖ రిజిస్ట్రార్ రాహుల్ రాజ్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## వైరా మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చావా శ్రీనివాసరావు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండల వనరుల కేంద్రంలో నూతన ఎంఈఓ గా చావా శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించి రిజిస్టర్లో తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను పాఠశాలలో మంచిగా అమలయ్యే విధంగా చూసి ఉపాధ్యాయులను కార్యోన్ముఖులను చేసి విద్యాభివృద్ధిలో ముందు ఉండటం కోసం ప్రయత్నిస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, గరికపాడు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు డి సత్యనారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు పిఆర్టియు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు భాస్కరరావు, సుధాకర్, టిపిటిఎఫ్ విజయ్ నాగేశ్వరరావు, ఎస్ టి ఎఫ్ పెనుగొండ ఉపేందర్ రావు, ఎస్టియు కరుణాకర్ రావు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి స్టాఫ్ పాల్గొన్నారు.

## శని అమావాస్య సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సప్తపురి శనిఘాట్ దేవస్థానమును సందర్శించిన పులిమామిడి రాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఏడాకులపల్లి గ్రామంలో అమావాస్య సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు శ్రీ శ్రీ శ్రీ సప్తపురి శనిఘాట్ దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శనిఅమావాస్య పర్వదినం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. భక్తులతో కలిసి పులిమామిడి రాజు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వారి మిత్రులు నర్సింలు గోల్డుస్మిత్, బగిలి విష్ణు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.ం

## రఘునాథ్ యాదవ్ విశిష్ట సేవలు అందించాలి..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్ ను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, సాంబశివరావు, శరత్, రాధాకృష్ణ, ప్రవీణ్, వంశీ, శివ మరియు ఇతర సభ్యులతో కలిసి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రఘునాథ్ యాదవ్ సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గౌరవ సూచకంగా శాలువాతో సన్మానించి, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతకు ప్రతీకగా మొక్కలను అందజేశారు.


## పురాతన శిల్పాలకు కాపలాగా మూడు శ్వేత నాగులు

**- వాటిని తొలగించిన కాసేపటికే ఊహించని సీన్**




ములుగు, నేటి శుభోదయ ::: ములుగు జిల్లాలోని జాతీయ సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పరిధిలో ఒక విచిత్రమైన, కలకలం రేపే ఘటన వెలుగుచూసింది. యూనివర్సిటీ ప్రహరీ గోడ నిర్మాణ పనుల వేళ కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయ శిలలతో పాటు, వాటి కింద నుండి ఏకంగా మూడు శ్వేతనాగులు బుసలు కొడుతూ బయటకు రావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన సిబ్బంది పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే.. సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ చుట్టూ రూ. 24 కోట్ల వ్యయంతో, 8.4 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే, ఈ పనులు ప్రారంభమైనప్పటి నుంచీ ఈ ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి ఆలయాల ఆనవాళ్లు, చారిత్రక అవశేషాలు బయటపడుతూనే ఉన్నాయి. చారిత్రక నేపథ్యం ఉన్నప్పటికీ, నిర్మాణ సంస్థ జేసీబీల సహాయంతో ఆ శిలలను తొలగిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తోంది. ఈ క్రమంలోనే జేసీబీతో ప్రహరీ గోడ కోసం కందకాలు తవ్వుతుండగా కొన్ని భారీ రాళ్లు అడ్డువచ్చాయి. సాధారణ రాళ్లే అనుకుని జేసీబీ ఆపరేటర్ వాటిని తొలగించేందుకు ప్రయత్నించగా అవి పురాతన ఆలయ నిర్మాణానికి ఉపయోగించిన రాతి శిలలని తేలింది. వాటిని కదిలించే క్రమంలో ఒక్కసారిగా మూడు శ్వేతనాగులు పడగవిప్పి బుసలు కొడుతూ బయటకు వచ్చాయి. అయితే శిలలను తొలగించే క్రమంలో జేసీబీ బకెట్ తగలడంతో ఒక శ్వేతనాగు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన రెండు పాములు భీకరంగా బుసలు కొట్టడంతో భయపడిపోయిన జేసీబీ డ్రైవర్, అక్కడి సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఇక ఈ ఘటన జరిగిన కొద్దిసేపటి తర్వాత కోలుకున్న ఆపరేటర్ తిరిగి వచ్చి జేసీబీ స్టార్ట్ చేసి పనులు ప్రారంభించడానికి ప్రయత్నించాడు. కానీ, అంతవరకు బాగానే ఉన్న జేసీబీ ఒక్కసారిగా మొరాయించడం స్టార్ట్ చేసింది. ఎంత ప్రయత్నించినా వాహనం స్టార్ట్ కాకపోవడంతో అక్కడ ఏదో దైవిక శక్తి ఉందనే ప్రచారం ఊపందుకుంది. దైవ సంకల్పం వల్లే ఇలా జరిగిందని భావించిన కాంట్రాక్టర్, సిబ్బంది ప్రహరీ గోడ నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. తవ్వకాల్లో బయటపడ్డ శిలల ఆకృతిని బట్టి ఇక్కడ కాకతీయుల నాటి పురాతన ఆలయం ఉండేదని స్పష్టమవుతోంది. అంతటి ప్రాచీన శిలల కింద శ్వేతనాగులు కాపలాగా ఉండటం, జేసీబీ మొరాయించడంతో ఈ ప్రాంతంలో ఏదో రహస్యం దాగి ఉందంటూ స్థానికులు తీవ్ర భయాందోళనలు, ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక పరిశోధకులు దీనిపై స్పందించాల్సి ఉంది.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వశనివారం మియాపూర్ లో అన్నదాన కార్యక్రమం



మియాపూర్ నేటి శుభోదయ .. :అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రజా నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వ శనివారం మియాపూర్ లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు సేవాభావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పేద మరియు అవసరత ఉన్న ప్రజలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్న దానం మహాదానం అని అట్టేపల్లి రామప్రభు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# పోరాటాలతోనే హక్కుల సాధన

**- బిజెపివి అవకాశవాద రాజకీయాలు- ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి- మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి- ఉత్సాహపూరిత వాతావరణంలో మహిళా సమాఖ్య జిల్లా మహాసభలు**




ఖమ్మం , వైరా, నేటి శుభోదయ ::: మహిళా పోరాటాలతోనే హక్కులు సాధించ బడ్డాయని ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఎందరో సంఘ సంస్కర్తలు, అమరుల పోరాటాల ఫలితంగా ఆస్తి, విద్య, సమానత్వపు హక్కు సహా పలు హక్కులను సాధించామని ప్రస్తుత పాలకులు ఆ హక్కులను నీరు గారుస్తూ మహిళా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య 22వ మహాసభలు శనివారం వైరాలోని తుల్లూరు తులశమ్మ నగర్ (కమ్మ వారి కళ్యాణ మండపం) లో జరిగాయి. పోటు కళావతి, దండి శ్రీజ, సిహెచ్ సీతామహాలక్ష్మి, బేబీ రాణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన నెదునూరి జ్యోతి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మహిళల జీవితాల్లో మార్పులు వస్తున్నాయని ప్రగతిశీల మార్పుల దిశగా మహిళా సమాఖ్య పని చేస్తుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్ట సభల్లో కల్పించేందుకు బిల్లు ప్రవేశ పెట్టడం వెనక బిజెపి అవకాశవాద రాజకీయం దాగి ఉందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సభ్యులకు అనుగుణంగానే బిల్లును ప్రవేశపెట్టవచ్చు కానీ బిజెపి ఆ దిశగా ఆలోచించకుండా డిలిమిటేషన్తో ముడిపెట్టిందని ఆమె తెలిపారు. కేవలం విపక్షాలను విమర్శించడం కోసం మాత్రమే బిల్లును ప్రవేశ పెట్టారు తప్ప బిల్లుపై బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో మహిళలపై బిజెపి పాలనలో దాడులు పెరుగుతున్నాయని బిజెపి పాలిత రాష్ట్రాల్లో కనీస న్యాయం గురించి ప్రశ్నించడం నేరంగా పరిగణిస్తున్నారని ఆమె తెలిపారు. మనుధర్మ శాస్త్రాన్ని ప్రబోధించడం ద్వారా బిజెపి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఆమె తెలిపారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు శ్రామిక మహిళలకు శాపంగా మారాయని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు బతకలేని స్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుని పట్ల పోలీసులు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయమని సత్వరం బండి భగీరథను అరెస్టు చేసి తగు రీతిలో శిక్షించాలని జ్యోతి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తులం బంగారం, నెలకు రూ.2,500 ఖాతాల్లో జమ, విద్యార్థులకు స్కూటీలు సహా అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. సమాన పనికి సమాన వేతనం లభించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

### మహిళా చైతన్యంతోనే సమాజ మార్పు

### : డాక్టర్ కాపా చంద్రకళ

మహిళా చైతన్యంతోనే సమాజంలో మార్పు వస్తుందని మహిళల స్థితిగతులను బట్టి సమాజాభివృద్ధిపై అంచనా వేయవచ్చునని వైరా మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అట్టడుగు వర్గాలకు చేరడం లేదని అవి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు మహిళా సమాఖ్య పోరాటాలు దోహదపడాలని ఆమె కోరారు. నాయకత్వ లేమి కూడా మహిళలకు శాపంగా మారుతుందని అత్యుత్తమ నాయకత్వం తయారు కావాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల్లో ఆరోగ్యం పట్ల కూడా చైతన్యం అవసరమని జబ్బులకు భయపడితే ప్రాణాలకే ప్రమాదమని మారిన ఆధునీక యుగంలో ప్రతి వ్యాధికి చికిత్స ఉందని దానిని త్వరితగతిన పొందడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని డాక్టర్ కాపా చంద్రకళ సూచించారు.

### - పలువురి సౌహార్ధ సందేశాలు

మహిళా సమాఖ్య జిల్లా మహాసభలను పురస్కరించుకుని ఐద్వా నాయకురాలు బుగ్గవీటి సరళ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి సందేశాలు ఇచ్చారు. బలమైన మహిళా ఉద్యమాలే ప్రజా చైతన్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వారు తెలిపారు. గ్రామ స్థాయి నుండి మహిళా ఉద్యమాన్ని నిర్మించడమే మహిళల పట్ల జరుగుతున్న వివక్ష, దాడులకు పరిష్కారమని వారు సూచించారు. ప్రతి ఘటనపైన మహిళలు స్పందించే తత్వాన్ని అలవర్చు కోవాలని వారు సూచించారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్, మహిళా సమాఖ్య నాయకురాలు ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, బత్తినేని నీరజ, నల్లమోతు శైలజ, మందడపు రాణి, కర్నాటి నళిని, ఏపూరి పద్మ, కారం కోటమ్మ, మేళ్లచెరువు లలిత, జమ్ముల లక్ష్మి, రంజాన్బీ తదితరులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభసూచికంగా మహిళా సమాఖ్య పతాకాన్ని బత్తినేని నీరజ ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల సంతాప సందేశాన్ని ప్రవేశపెట్టగా కార్యదర్శి నివేదికను ఏపూరి లతాదేవి ప్రవేశపెట్టారు. ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు నల్లమోతు శైలజ అధ్యక్ష ఉపన్యాసం చేశారు.



## మెగా మెడికల్ క్యాంపుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: ఈ నెల 23వ తేదీన మియాపూర్ బీకే ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రి, ప్రజాసేవా పంథాలో అగ్రగామి నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.సమాజంలోని ప్రతి వర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు,ఉచిత వైద్యం,అవసరమైన మందులను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాంబశివరావు , శరత్ , రాధాకృష్ణ , ప్రవీణ్ , వంశీ , శివ , ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ పూర్తి సహకారాన్ని అందించారు.

## రాజ్యాంగ పరిరక్షణకు జర్నలిస్టుల కృషి అవసరం

**- జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నేత విరాహత్ అలీ**

వరంగల్, నేటి శుభోదయ ::: భారత దేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగాన్ని పరిరక్షించు కునేందుకు జర్నలిస్టుల కృషి ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు గాను, శనివారం జరిగిన భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన హక్కుతోనే మీడియా సమాజంలో తన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మధు గౌడ్, రాష్ట్ర నాయకులు కె.సంతోష్, వి.రమణ, జి.రాజిరెడ్డి, టి.సుధాకర్, విద్యాసాగర్, శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సదయ్య, కోశాధికారి అమర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో డ్రైనేజ్ సమస్య ఉండకూడదు

**= సర్పంచ్ దేశపాగ నరసింహ**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నరసింహ మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైవింగ్ సమస్యలు ఎక్కడున్నా వెంటనే తెలియజేయాలని అన్నారు. డ్రైనేజ్ సమస్యలు ఉన్నచోట దగ్గరుండి క్లీనింగ్ చేయించడం జరిగింది ఎక్కడైనా సరే గ్రామంలో సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయవలసిందిగా గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో..సర్పంచ్ దేశపాగ నర్సింహ ఉప సర్పంచ్ షేక్ ఏజాస్ కల్వకోల్ మహేందర్ వార్డ్ మెంబర్ రంగుల రవి, ఆకన్ పల్లి రాజశేఖర్ ఖయూమ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి సొంటి జానయ్య

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి కి దరఖాస్తు చేసిన వినోద్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవీ కి పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్ర నాయకులు, పరిశీలకులు శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పదవి కి దరఖాస్తులు స్వీకరించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ 13 వ వార్డు సభ్యులు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు కోడిరెక్క వినోద్ దరఖాస్తు చేసుకున్నారు. వినోద్ కు మద్దతుగా నేలకొండపల్లి మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు పరిశీలకులను కలిసి వినోద్ కు ఇవ్వాలని కోరారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటమే కాకుండా..సామాజి సేవా కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. యువత కు అవకాశం కల్పించాలని మద్దతుదారులు పరిశీలకులను కోరారు. ఈ సందర్భంగా . కోడిరెక్క వినోద్ మాట్లాడారు.. పార్టీ కోసం సైనికుల్లా పని చేస్తానని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాలను పాటించటమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాల కోటేశ్వరరావు, కాసాని సంధీఫ్, మన్నె నరేష్, కె. నాగేశ్వరరావు, వి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిజామాబాద్లో తొలి యాంజియోగ్రామ్ విజయవంతం

**జిల్లాలో మరింత పెరుగనున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే నేటి శుభోదయ :ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిజామాబాద్లో తొలి యాంజియోగ్రామ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించబడినట్లు ఇన్చార్జ్ సూపరింటెండెంట్ డా.నాగ మోహన్ రావు తెలిపారు.సింకోపల్ అటాక్స్తో బాధపడుతున్న యాదయ్యకు శనివారం ఉదయం యాంజియోగ్రామ్ విజయవంతంగా నిర్వహించబడింది.కార్డియాలజీ,వైద్య బృందం సమిష్టి కృషితో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఆధునిక గుండె వైద్య సేవల బలోపేతానికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని జిజిహెచ్ ఇంచార్జ్ సూపరిండెంట్ డా.నాగ మోహన్ రావు పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి నిరంతరం కృషి చేస్తోందన్నారు.డా.నాగ మోహన్ రావు తెలిపారు.




## బదిలీపై వెళ్తున్న మినిస్టీరియల్ స్టాఫ్ కు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో భాద్యతలు నిర్వహిస్తూ కొత్తగూడెం 5 వ బెటాలియన్ కు బదిలీపై వెళ్తున్న మినిస్ట్రియల్ సిబ్బంది సెక్షన్ సూపరిండెంట్ జానకిరామ్, సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది చేసిన సేవలను కొనియాడుతూ కొత్త స్థానంలోనూ విజయవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏవో చంద్రకళ, మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కి శుభాకాంక్షలు తెలిపిన టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లాకు నూతనంగా వచ్చిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, సీనియర్ కార్యకర్త మురళి కృష్ణ లు పలు అంశాలను కలెక్టర్ కి వివరించారు. సెన్సస్ 2026 - 27 జనాభా గణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పై వత్తిడి తగ్గించాలని, మండల అధికారులు ఉపాధ్యాయుల పై వత్తిడి చేస్తున్నారని, ఖమ్మం జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున, గ్రామాలలో ఉదయం ప్రజలు ఇంటి వద్ద ఉండటంలేదని, ప్రతి రోజూ టార్గెట్ కాకుండా అవకాశం ఉన్నంత వరకు చేస్తారని, ప్రతి రోజూ అవకాశం ఉన్నంత వరకు రిపోర్ట్ చేస్తారని, మీరు ఇచ్చిన టైం జూన్ 9 వరకు తప్పని సరిగా సెన్సెస్ సర్వే పూర్తి చేస్తారని ప్రాతినిధ్యం చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు . ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.

## కమ్యూనికేషన్ ను మెరుగుపరచుకోవాలి

**సిపి -సన్ ప్రీత్ సింగ్.**



హనుమకొండ ప్రతినిధి: నేటి శుభోదయ; (మే 16): పోలీసు కమ్యూనికేషన్ విభాగానికి నూతన ఏసీపీ గా బాధ్యతలు చేపట్టిన బి. సుమతి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను హనుమకొండ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమ్యూనికేషన్ వ్యవస్థ అత్యంత కీలకమైనదని నేరస్తులను పట్టుకోవడానికి దాన్ని అందరు మెరుగు పంచుకోవడానికి తీవ్రంగా కృషి చేయాలని కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు

## డీజీపీ సీవీ ఆనంద్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ..

**నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లడి..**




శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తో శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1991 బ్యాచ్కు చెందిన ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తన సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని, పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ.. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు సీవీ ఆనంద్ అనుభవం, నాయకత్వం, సేవా భావం మరింత శక్తినివ్వాలని కోరుకున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ విస్తరించిందని, అత్యధిక జనాభా ఉన్నారని, ఆ ప్రాంతంపై నిఘాను పటిష్టం చేయాలని కోరినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అలాగే జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.


## కార్మిక పోరాట సమితి (ఖూూ) 11 వ వార్షికోత్సవం




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ఈ వార్షికోత్సవ కార్యక్రమం వన దుర్గభవాని మాత దేవాలయం ఏడుపాయలు లో ఖూూ అధ్యక్షులు శ్రీ కొత్త గొల్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వీ=ఖీ మెదక్ ప్లాంట్ కార్మిక మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశానికి సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మరియు పట్టణ రాజకీయ నాయకులు జిల్లా జీూజ నాయకులు సత్తయ్య యాదవ్ మరియు యూనియన్ నాయకులు మల్లేశం నారాయణ విష్ణువర్ధన్ రెడ్డి కృష్ణ విఠల్ శ్రీనివాస్ రాజ్ కిరణ్ వెంకట్రావు వీరన్న సత్యనారాయణ రెడ్డి జైపాల్ నర్సింలు రాచయ్యా స్వామి వీణ నజీర్ పాల్గొనడం జరిగింది.. ఈ సమావేశంలో ఖూూ యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ 11వ వార్షికోస్తానికి వచ్చిన కార్మికులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మీ అందరి సహకారంతో ఈ 11 సంవత్సరాల లో రెండుసార్లు యూనియన్ను గెలిపించడం జరిగింది.ఇకముందు కూడా యూనియన్ను ప్రోత్సహించాలని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కార్మికుని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని చెప్పటం జరిగింది. అధిక సంఖ్యలో పాల్గొన్న కార్మికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## రోడ్డుపైకి చేరిన ఆటోలు.. తాడుతో లాగి కేంద్రంపై సీపీఎం ఆగ్రహం!

**(నిజామాబాద్ రూరల్ సిరికొండ**



నేటి శుభోదయ ప్రతి నిధి ):పెట్రో, డీజిల్ ధరల పెంపుపై సీపీఎం నిరసన.. ఆటోను తాడుతో లాగి నిరసన వ్యక్తం చేసిన నాయకులుకేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మండిపడ్డ సీపీఎం.. ఇంధన ధరలు తగ్గించాలని డిమాండ్పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావంతో సామాన్య ప్రజలు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆటోకు తాడు కట్టి రోడ్డుపై లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయని నాయకులు మండిపడ్డారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అమావాస్య సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**అధిక సంఖ్యలో హాజరైన భక్తులు..విశేషమైన విశిష్టత గల రోజు 16వ తేదీ శనివారం**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: మామూలుగా అయితే ప్రతి అమావాస్యనాడు పరమశివుడిని భక్తితో ఆరాధిస్తారు. కానీ ఈ 16వ తేదీ నాడు వచ్చిన అమావాస్యకు చాలా విశిష్టత ఉంది. సమస్త లోకాలు ఎవరికి అయితే భయపడతారో ఆ మహా శనీశ్వరుడి జయంతి ఈ శనివారం నాడు వచ్చింది. మామూలుగా అయితే కూడా శనివారం నాడు నవగ్రహాలకు పూజలు చేస్తారు. శని బాధలు ఉండకూడదని ఆ శనీశ్వరుడికి తైలాభిషేకం చేస్తారు. అది అమావాస్యనాడు శనివారం కలిసి వస్తే ఆ రోజు శనీశ్వరుడికి ఇష్టమైన రోజుగా భావించి ప్రత్యేకంగా పూజలు చేస్తారు. కానీ ఈ 16వ తేదీనాడు వచ్చిన అమావాస్య మూడు విశిష్టతలతో కూడుకున్నది. శనీశ్వరుడికి ఇష్టమైన శనివారం అందులో అమావాస్య ఆపై అతని జయంతి.. ఇంకేముంది అన్ని రకాలు కలిసి వచ్చిన ఈ రోజును భక్తులు వదులుకుంటారా.. శనీశ్వర ఆలయం ఎక్కడ ఉందా అని వెతుక్కుంటూ పరుగులు పెడతారు.. అంతేకాకుండా అమావాస్యనాడు మహాశివుడికి పంచామృతాలతో అభిషేకం చేసి నైవేద్యములు సమర్పిస్తే అంతా మంచి జరుగుతుందనే నమ్మకం ఆయన భక్తులలో ఉంటుంది.



ఇది అలా ఉంచితే సదాశివపేటలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో అమావాస్యను పురస్కరించుకొని భక్తులు ఘనంగా అభిషేకాలు పూజలు చేశారు. 1983 84 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పూజ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కిష్టయ్య దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బసవరాజు స్వామి నేతృత్వంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. మంగళ హారతులు అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం గావించారు. మల్లికార్జున స్వామిని దర్శించడానికి సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్- ప్రస్తుత కో ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ , అశోక్, మున్సిపల్ మేనేజర్,శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంకా చాలామంది భక్తులు రాగా ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల మిత్రబృందం అధ్యక్షుడు గంట శివయ్య ఆధ్వర్యంలోని మిత్రులు శంకర్ గౌడ్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్, వెంకట్రావు,జనార్ధన్, సంగమేశ్వర్, నందు, రవి, ప్రమోద్ పటేల్, కందికృష్ణ, రజనీకాంత్, రవి టీచర్ పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో చిన్నారి,తాత అదృశ్యం -- పోలీసుల గాలింపు





( నేటి శుభోదయ మహేశ్వరం మే16:)తేదీ 16.05.2026 న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని వాడి-ఎ-ముస్తఫా ప్రాంతానికి చెందిన స్త్రీ.తస్కీం బేగం (23),గృహిణి, తన కుమార్తె మరియు తండ్రి అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, 15.05.2026 రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో ఫిర్యాదుదారురాలు తన పొరుగువాడు షేక్ మైరాజ్‌కు ఇవ్వాల్సిన ఈఎంఐ ఈఎంఐ చెల్లించేందుకు ఇంటి నుండి బయటకు వెళ్లింది.ఆ సమయంలో తన 5 సంవత్సరాల కుమార్తె జహేరా ఫాతిమా మరియు తన తండ్రి షేక్ మెహ్రాజ్‌ను ఇంటి వద్ద వదిలి వెళ్లింది.తర్వాత ఈఎంఐ చెల్లించి తిరిగి ఇంటికి వచ్చేసరికి,తన కుమార్తె మరియు తండ్రి ఇంట్లో కనిపించలేదు.కొంతసేపు వేచి చూసినప్పటికీ వారు రాకపోవడంతో,ఫిర్యాదుదారురాలు సమీప ప్రాంతాలు మరియు బంధువుల వద్ద వెతికినా వారి ఆచూకీ లభించలేదు.అదృశ్యమైన సమయంలో చిన్నారి పసుపు రంగు టీ-షర్ట్,నలుపు రంగు ట్రాక్ ప్యాంట్ ధరించి ఉండగా,జుట్టు పోనీటెయిల్‌గా కట్టుకుని ఉంది.ఆమె తండ్రి తెలుపు రంగు షర్ట్ ధరించి ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి,అదృశ్యమైన వారిని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

## జర్నలిస్టుల అభ్యున్నతి కోసం అండగా ఉంటాం..!!

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**




హనుమకొండ ప్రతినిధి నేటిశుభోదయ; (మే 16):హనుమకొండ జిల్లాలో పనిచేసే జర్నలిస్టుల అభ్యున్నతి కోసం అండగా ఉంటామనీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో జరిగిన టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందువలన సౌకర్యాలు అన్నిటిని ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టులకు సహకరిస్తామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సర్వసభ్య సమావేశంలో వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని, పక్షపాత వైఖరి లేకుండా జర్నలిస్టు పాత్ర నిర్వహించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం, సమాజానికి సరైన దిశానిర్దేశం చేయడం అనే



బాధ్యతను జర్నలిస్టులు భుజాన వేసుకుంటారని ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి పేర్కొన్నారు.అనేక కష్టాలు, సవాళ్లను ఎదుర్కొంటూనే ప్రజలకు సేవలందిస్తున్న పనిచేసే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, గృహనిర్మాణ స్థలాలు (ప్లాట్లు), అక్రిడిటేషన్ వంటి అంశాలకు సంబంధించి హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తామనీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం,టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని, హాజరైన అతిథులను ఘనంగ

## కేశంపేటలో ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు మరియు డైరీ యూనిట్ల పథకాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. ఈ పథకాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తం 128 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, అందులో 110 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.ఈ ఇంటర్వ్యూలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేశంపేట బ్రాంచ్ మేనేజర్, గ్రామీణ బ్యాంకు వెల్జాల మరియు కొత్తపేట బ్రాంచ్ మేనేజర్లు, కేశంపేట, నిడదవెల్లి, వేములనర్వ ప్రాంతాలకు చెందిన కెనరా బ్యాంకు అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. అదేవిధంగా ఏపీఎం ఐకేపీ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కూడా పాల్గొని లబ్ధిదారుల అర్హతలు పరిశీలించారు.అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు త్వరలోనే యూనిట్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఇల్లందు సబ్ జైలు ను సందర్శించిన జడ్జి స్వరూప కాటం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 16,( నేటి శుభోదయ),ఇల్లందు సబ్ జైల్ ను ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం సందర్శించి ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఖైదీలు సత్ప్రవర్తన తో మెలగాలని సూచనలు చేశారు, మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో ఖైదీలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం సబ్ జైల్ పరిసరాలను పరిశీలించినారు, పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు సబ్ జైల్ లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తిక్, సబ్ జైల్ సూపరిడెంట్ చంద్రశేఖర్, జైలు సిబ్బంది, సాంబ, శాంతి స్వరూప్, భాస్కర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని శాంతినగర్ శివార్లలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి

**- 07 గురు అరెస్ట్, ఒకరు పరారీ రూ.33 వేల రూపాయలనగదు స్వాధీనం**

కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని శాంతి నగర్ శివార్లలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 08 మందిలో 07 గురుని అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడిలో రూ.33,000/- ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు.అన్నపురెడ్డిపల్లి పోలీసులు పేకాటలో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేశారు.

## 'మీ సురక్ష'తో గృహ సహాయకుల ధృవీకరణ

**మల్కాజిగిరి కమిషనరేట్‌లో ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం**





మల్కాజిగిరి, కమిషనరేట్ మే 16:నేటి శుభోదయ:నగర పరిధిలో పెరుగుతున్న నివాస కాలనీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, మారుతున్న నేర ధోరణులను దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ "మీ సురక్ష" పేరుతో ప్రత్యేక కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గృహ సహాయకులు, డ్రైవర్లు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్లు తదితర సిబ్బంది వివరాల నమోదు, ధృవీకరణ ఈ కార్యక్రమం ద్వారా చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ బి. సుమతి తెలిపారు.శనివారం నుంచి కమిషనరేట్ పరిధిలోని 28 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 550 కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, నివాస ప్రాంతాల్లో ఒకేసారి పోలీసులు తనిఖీలు చేపడుతున్నారని వెల్లడించారు.ఇళ్లలో పనిచేసే పనిమనుషులు, వంటమనుషులు, డ్రైవర్లు, వాచ్‌మెన్‌లు, గార్డెనర్లు, కేర్‌టేకర్ల వివరాలను సేకరించి డిజిటల్ విధానంలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం హాక్‌ఐ అల్ట్రా యాప్‌తో పాటు గూగుల్ ఆధారిత ఆన్‌లైన్ ఫారమ్‌లను వినియోగిస్తున్నట్లు చెప్పారు.నివాసుల సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, వాలంటీర్లు, కాలనీ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, పిల్లల భద్రతకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, హాక్‌ఐ అల్ట్రా యాప్ లేదా గూగుల్ లింక్ ద్వారా వివరాలు నమోదు చేయాలని కమిషనర్ బి. సుమతి విజ్ఞప్తి చేశారు.

## నేపాలి దొంగల ముఠా గుట్టురట్టు

**మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసుల సంచలన విజయం‌నలు.గురు అరెస్ట్.. భారీగా బంగారం, వెండి స్వాధీనం.పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు**





మల్కాజిగిరి కమిషనరేట్ , మే 16 (నేటి శుభోదయ):మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో సంచలనం రేపిన జవహర్‌నగర్ హౌస్ డకాయితీ కేసును పోలీసులు ఛేధించారు. నేపాల్‌కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను గుర్తించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ తెలిపారు. శనివారం నేరెడ్ మెట్ కమిషనరేట్ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ మొహన్స్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్న అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీమోహన్ నర్సిపురం నివాసంలో ఈ నెల 11వ తేదీ రాత్రి దోపిడీ జరిగినట్లు తెలిపారు. ఇంట్లో వృద్ధ దంపతులు మాత్రమే ఉంటున్నారనే విషయాన్ని ముందుగానే గమనించిన నేపాలి కార్మికులు రాజేష్, మీనా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దోపిడీకి కుట్ర పన్నారు.ఈ క్రమంలో సబీనా అలియాస్ సునీతను ఇంటి పనిమనిషిగా బాధితుడి ఇంట్లో చేర్పించారని, రాజేష్‌ను ఆమె భర్తగా పరిచయం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. అనంతరం పథకం ప్రకారం ఈ నెల 11న సర్వెంట్ క్వార్టర్స్‌లో మీనా పుట్టినరోజు వేడుక




పేరుతో సమావేశమై రాత్రి సమయంలో ఐదుగురు నిందితులు ఇంట్లోకి ప్రవేశించారని తెలిపారు.దంపతులను బెదిరించి, మత్తు పదార్థం ఇచ్చి స్పృహ తప్పించి చేతులు, కాళ్లను ప్లాస్టిక్ టేప్‌లు, బట్టలతో కట్టేసి అల్మారాలు పగులగొట్టి సుమారు 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కిలోల వెండి వస్తువులు, రెండు మొబైల్ ఫోన్లు, 3 వేల అమెరికన్ డాలర్లు నగదు సహా భారీ మొత్తంలో విలువైన వస్తువులను అపహరించినట్లు పేర్కొన్నారు.దోపిడీ అనంతరం ఆటోరిక్షా, స్కూటర్‌లలో అక్కడి నుంచి పరారైన నిందితులు, అనంతరం రెండు ట్యాక్సీలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని దేశం విడిచి పారిపోవాలని యత్నించినట్లు తెలిపారు. యాప్రాల్ సమీపంలో వదిలివేసిన స్కూటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.దర్యాప్తులో నిందితులు మీనా అలియాస్ మమత, రాజేష్‌లపై గతంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో రాత్రి వేళ గృహ చోరీ కేసు నమోదై ఉన్నట్లు బయటపడిందన్నారు. ఘటనాస్థలంలో సేకరించిన వేలిముద్రలు, శాస్త్రీయ ఆధారాల ద్వారా మీనా పాత్ర నిర్ధారణ అయ్యిందని వెల్లడించారు.కేసు ఛేదన కోసం లా అండ్ ఆర్డర్, సీసీఎస్, ఎస్ఓటీ విభాగాలకు చెందిన ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బెంగళూరు, లక్నో, నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో గాలింపు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. 250కి పైగా సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ సహకారంతో ఐదు రోజులపాటు నిరంతరంగా శ్రమించి నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు.సికింద్రాబాద్ రేతిఫైల్ బస్ స్టేషన్ వద్ద ఈ నెల 16న ఉదయం నలుగురు నిందితులు --- సునీత అలియాస్ సబీనా (28), బిస్వాల్ అలియాస్ విశ్వాల్ (30), కమల్ బహదూర్ చాలౌనే (34), జంకర్ బహదూర్ చాలౌనే అలియాస్ శంకర్ (38)లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వీరంతా నేపాల్‌కు చెందిన వారేనని తెలిపారు.నిందితుల వద్ద నుంచి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.కేసును వేగంగా ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని కమిషనర్ బి. సుమతి అభినందించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబర్చిన సిబ్బందికి తగిన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## రంగారెడ్డిలో దిశ మీటింగ్ -- శాఖల పనితీరుపై సమీక్ష

**డబుల్ ఇండ్లు, రుణాలపై ఎంపీ విశ్వేశ్వర్ కీలక ఆదేశాలు రెడ్డి**



( నేటి శుభోదయ మహేశ్వరం మే16:)రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివిధ శాఖల పనులపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.విద్య,వైద్యం,గ్రామీణ నీటి సరఫరా,వ్యవసాయం,పంచాయితీ రాజ్,పౌర సరఫరాలు,పరిశ్రమలు,పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ,ఉద్యానవనం,మిషన్ భగీరథ, గృహ నిర్మాణం,రహదారులు తదితర శాఖల పనితీరును జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి సమీక్షించారు.ప్రభుత్వ పథకాలపై గ్రామాలు,మండలాలు,పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ సూచించారు.అంగన్వాడీల్లో సిబ్బంది కొరత లేకుండా




చూడాలని,పిల్లలకు పోషకాహారం, గుడ్డు,పాలు అందించాలని చెప్పారు.బాల్యవివాహాల నివారణపై దృష్టి పెట్టాలని,పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖకు సూచించారు.అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని,మత్స్యకారులకు శిక్షణతో పాటు అవసరమైన వలలు అందించాలని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.బ్యాంకు రుణాలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి,ముద్ర, విశ్వకర్మ వంటి పథకాల ద్వారా లబ్ధిదారులకు త్వరగా రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు.జిల్లాలో అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేయాలని,పాడి ఉత్పత్తి పెంపుపై చర్యలు తీసుకోవాలని సూచించారు.పశువైద్య సేవలు అందుబాటులో లేకపోవడంపై స్పందించిన కలెక్టర్, గోపాలమిత్ర పథకం ద్వారా సేవలు మెరుగుపరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు కీలకం

**పోక్సో చట్టంపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ**

**బేగంపేట్, మేడిపల్లిలో కొత్త భరోసా కేంద్రాల ప్రతిపాదన : సీపీ బి. సుమతి**



మల్కాజ్‌గిరి కమిషనరేట్ , మే 16, నేటి శుభోదయ: మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల దర్యాప్తులో బాధితుల పట్ల సున్నితత్వంతో పాటు వృత్తిపరమైన నైపుణ్యం అత్యంత కీలకమని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ పేర్కొన్నారు. పోక్సో చట్టం సమర్థవంతమైన అమలుపై మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.బాధితురాలి వాంగ్మూలాన్ని దర్యాప్తు అధికారి సమగ్రంగా నమోదు చేయడం ద్వారా సాక్ష్యాల గొలుసు బలోపేతం అవుతుందని సీపీ తెలిపారు. మహిళలు, చిన్నారుల రక్షణకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు బేగంపేట్, మేడిపల్లి ప్రాంతాల్లో రెండు కొత్త భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు వెల్లడించారు.సమన్వయంతో పనిచేయడం వల్ల మహిళలకు సంబంధించిన కేసుల్లో శిక్షల శాతం 4.75 శాతం నుంచి 14 శాతానికి పెరిగిందని, మహిళలు, పిల్లలకు సంబంధించిన పెండింగ్ కేసులు 20 శాతం తగ్గినట్లు ఆమె వివరించారు.శిక్షణలో భాగంగా పోక్సో చట్టంలోని కీలక నిబంధనలు, బాలల స్నేహపూర్వక దర్యాప్తు విధానాలు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, బాధితులకు చట్టపరమైన సహాయం, ట్రామా నిర్వహణ తదితర అంశాలపై నిపుణులు అవగాహన



కల్పించారు.ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ సుధ ఫోరెన్సిక్ పరీక్షలు, కేసు అధ్యయనాలపై వివరించగా, మమతా రఘువీర్ మహిళలు, చిన్నారుల భద్రత, మానసిక క్షోభ నిర్వహణపై ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీసీపీ టి. ఉషారాణి, అడిషనల్ ఎస్పీ డాక్టర్ పి. అశోక్, ఏసీపీలు పి. వెంకటేశ్వర్లు, జె. రమేష్ కుమార్, లీగల్ అడ్వైజర్ కృష్ణమోహన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం

**-- సోనియా గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీ.వో ఆర్డి నంబర్ 679 ను జారీ చేసినందుకు, ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఉద్యమకారుల చిరకాల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ఉద్యమకారులంతా చాలా ఆనందంతో ఉన్నారు గాని, కమిటీ యొక్క విధి విధానాలను స్పష్టంగా తెలియ జేయాలని కాలయాపన చేయకుండా శ్రీకృష్ణ కమిటీ లాగా ఊరూ,ఊరూ వాడ,వాడ తిరిగి ఉద్యమకారులను, నాయకులను నేరుగా కలిసి గుర్తింపు కార్డులను జారీ చేసి తుది నివేదికను తయారుచేసి తక్కువ టైంలో ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , గుంతేటి వీరభద్రం, పగడాల నరేందర్,బచ్చల పద్మాచారి,షేక్ అబ్బాస్,బత్తిన మధుగౌడ్, లింగనబోయిన సతీష్, కూరపాటి సుశీల , రవిచంద్ర చౌహాన్, బాలిన భాస్కర్ రెడ్డి,దరిపల్లి వీరబాబు,మోత్కూరి వేంకటేశ్వరా చారి,భుక్య శ్రీనివాస్ నాయక్,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,కోడిరెక్క ఉమాశంకర్,గాజుల రవి కుమార్,ఆసిఫ్, బురాన్,కోటేశ్ యాదవ్, రెడ్డబోయిన వరలక్ష్మి ,గ్లోరి, కమలమ్మ ధనలక్ష్మి ,స్వరూప, కోసూరి వీరబాబు ,పగడాల నాగరాజు, పగడాల శీను ,గాలి రాము, ఇనుప శీను , లంజేపల్లి బాబు ,నార్పొంగు వెంకట్ ,పరికపెల్లి ఎల్లయ్య ,ఎస్ కే యాకూబ్, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.



## 'జెఈఈ (అడ్వాన్సుడ్) -2026' పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు : పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మే 17వ (ఆదివారం)తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జెఈఈ (అడ్వాన్సుడ్) -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం5:30 గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ - 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

**తరుగు పేరుతో రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు... కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు. 167 కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారుల నియామకం- జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 16,( నేటి శుభోదయ ),రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 167 కొనుగోలు కేంద్రాలకు 167 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని వెల్లడించారు.ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, తార్పాలిన్లు, తూకం యంత్రాలు, హమాలీలు, రవాణా సదుపాయాలు తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు తీసుకువచ్చే ధాన్యం, మొక్కజొన్నను వేగవంతంగా కొనుగోలు చేసి వెంటనే నిల్వ కేంద్రాలకు తరలించే విధంగా సమన్వయ చర్యలు చేపట్టామని తెలిపారు.జిల్లాలో మొత్తం 94,198 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగగా, సుమారు 2,44,915 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,400 చొప్పున రైతులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి 94,822 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 11 కొనుగోలు కేంద్రాల ద్వారా 32,546.350 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.కొనుగోలు చేసిన మొక్కజొన్నలో 19,595.350 మెట్రిక్ టన్నులను ఇప్పటికే గోదాములకు తరలించామని, మిగిలిన 12,951 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా త్వరితగతిన తరలించేందు కు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోకుండా అవసరమైన రవాణా సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ నిరంతర లోడింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా 6,50,927 గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న నిల్వ కోసం జిల్లాలోని కొదాడ, బాదలాపురం, మత్తంపల్లి, కుక్కడాం, కరేపల్లి, యెల్లందు, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి తదితర ప్రాంతాల్లోని శాస్త్రీయ గోదాములను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 41,814 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గోదాముల్లో ప్రస్తుతం 19,622 మెట్రిక్ టన్నుల స్థలం వినియోగంలో ఉండగా, ఇంకా 22,192 మెట్రిక్ టన్నుల ఖాళీ నిల్వ స్థలం అందుబాటులో ఉందన్నారు.ధాన్యం తేమ శాతం, తరుగు తదితర అంశాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా రైస్ మిల్లర్లు తరుగు పేరుతో అనవసర కోతలు విధించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు.ఈ ఏడాది జిల్లాలో అధిక స్థాయిలో ధాన్యం దిగుబడి నమోదవుతున్న నేపథ్యంలో నిల్వల కోసం ప్రత్యామ్నాయ స్థలాలను కూడా ప్రత్యేకంగా గుర్తించి సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న ఫంక్షన్ హాళ్లు, గోదాములు, పాఠశాల భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగిస్తూ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు .రైతులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే సంబంధిత ప్రత్యేక అధికారులకు లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆరుగాలంశ్రమించి పండించిన రైతుల పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

## రక్షిత కౌలుదారుల రికార్డులు మాయం

**ఆ రెండు మండలాలలో 1973 - 1974 పహనీలు ఉండవ్**

**స్వార్థంతో రికార్డులు మాయం చేస్తున్నారు. విచారణ జరిపి చర్య తీసుకోండి . జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 16:రెవెన్యూ కార్యాలయంలో రికార్డులకు భద్రత లేకుండా పోతుందని, దీంతో రక్షిత కౌలు దారులుగా ఉన్న రైతులు అన్యాయానికి గురవుతున్నారని, కార్యాలయంలో రికార్డుల మాయం వెనక ఏం జరిగిందో అనే విషయాన్ని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు , షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖలో ఫిర్యాదు చేశాడు. రెవెన్యూ కార్యాలయాలలో ఉండాల్సిన అధికారులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటున్నాయని, 1973 - 1974 సంవత్సరానికి సంబంధించి పహనీలు కొంతమంది స్వార్థంతో మాయం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 33 కు సంబంధించిన పహనీలు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో లేదని, అదేవిధంగా నందిగామ మండలం లోని సర్వే నెంబర్ 22, 39, 40, 42, 43, 44, 47 కు సంబంధించిన పహనీలు రైతుల వద్ద ఉన్నప్పటికీ రెవెన్యూ కార్యాలయంలో మాయం అయ్యాయని దీంతో రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థంతోనే రికార్డులను మాయం చేశారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు..

## జెపి దర్గాకు రాష్ట్ర మైనార్టీ చైర్మన్ ఇఫ్రాన్ అలీ

**స్వాగతం పలికిన ఉపసర్పంచ్ ఎస్డి సిరాజ్**

**మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఇఫ్రాన్ అలీ**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 16: కొత్తూరు మండలంలోని ఇముల నర్వ సమీపంలోని ప్రసిద్ధిగాంచిన జేపీ దర్గాకు రాష్ట్ర మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇఫ్రాన్ అలీ విచ్చేశారు. ఆయనకు ఉపసర్పంచ్ ఎస్ డి సిరాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం దర్గాలో మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ చైర్మన్ మాట్లాడుతూ.. జాంగిర్ బాబా ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ ఖదీర్,మహబూబ్ యూసఫ్,బిన్ నజార్, తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి గ్రామంలో

### ఉపాధి హామీ పథకం ఫీడర్ ఛానల్ పనులకు శ్రీకారం

**-సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పనులు**



నేటిశుభోదయ: తలకొండపల్లిజూలపల్లి లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులకు శ్రీకారం.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ మరియు ఉపసర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి. అశోక్ ముదిరాజ్, ఉపాధి హామీ కూలీలు,లక్ష్మిదేవి ,వెంకటేష్ ప్రజాపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో హాజరై పనులు విజయవంతంగా ప్రారంభించారు.గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం పనులు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

## షాద్‌నగర్‌లో ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలు చేస్తున్న ముగ్గురు అరెస్ట్

**బంగారం, వెండి ఆభరణాలు, నగదు, బైక్ స్వాధీనం -- మరో మూడు చోరీ కేసులు వెలుగులోకి.ప్రెస్ మీట్ లో వెల్లడించిన పోలీసు అధికారులు**








షాద్‌నగర్, నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మే 16:షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు, బంగారం, వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్లు మరియు చోరీకి ఉపయోగించిన హోండా షైన్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షాద్‌నగర్ కాలనీకి చెందిన కుక్కలి సురేష్ తన భార్య అనారోగ్యంతో 7వ తేదీన ఇంటికి తాళం వేసి స్వగ్రామానికి వెళ్లగా, 9వ తేదీన తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు, బెడ్‌రూమ్ బీరువాల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు చోరీ జరిగినట్లు గుర్తించాడు. దీనిపై షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా పోలీసులు రోహిత్ కుమార్, శివమ్ సింగ్, సాగర్ కుమార్ రవిదాస్ అనే ముగ్గురు నిందితులను 16వ తేదీన అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులు మేడ్చల్ ప్రాంతంలో చోరీ చేసిన హోండా షైన్ బైక్‌పై షాద్‌నగర్‌కు వచ్చి +ఎ= కాలనీలో తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకుని చోరీ చేసినట్లు వెల్లడించారు.చోరీ చేసిన కొంత బంగారం, వెండి వస్తువులను షాద్‌నగర్ =ఆజ బస్ స్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తికి రూ.40 వేలకి విక్రయించి వచ్చిన డబ్బును ముగ్గురు పంచుకున్నట్లు తెలిపారు. మిగిలిన వస్తువులను తరువాత అమ్మాలని దాచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు.ఇదే కాకుండా షాద్‌నగర్ పరిధిలోని ఫార్చున్ కాలనీ, జూఖ రోడ్ న్యూ రాఘవేంద్ర కాలనీ ప్రాంతాల్లో మరియు మేడ్చల్ పరిధిలో మరో చోట కూడా చోరీలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు వెల్లడించారు.నిందితుల వద్ద నుంచి రూ.20 వేల నగదు, హోండా షైన్ బైక్, రెండు సెల్‌ఫోన్లు, వెండి కాళ్ల కడియాలు, వెండి పట్టగొలుసులు, బంగారు చెవి కమ్మలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు.ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి, షాద్‌నగర్ ఏజూ సిహెచ్ శిరీష, ాజూ లక్ష్మీనారాయణ, ఇన్‌స్పెక్టర్ కె.సీతారాం పర్యవేక్షణలో ఋూ× శివరెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ టీమ్ ఈ కేసును ఛేదించింది. కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## మే 18న నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్‌కు పటిష్ట ప్రణాళిక

**: అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**- విపత్తుల నిర్వహణ పట్ల మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలి**

**- వరద ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనల మేరకు నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ పై సమీక్షించిన అదనపు కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: మే 18న ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వరద ప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించి పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ విపత్తులనిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మున్నేరు వరదలు లేదా ఇతర భారీ వరదలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరు పై మాక్ ఎక్సర్సైజ్ మే 18న నిర్వహణకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని నీటి వనరులపై నిరంతరం నిఘా, భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం ఎగువ, దిగువ ప్రాంతాలతో సమన్వయం, విపత్తుల సమయంలో వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, ఆపద మిత్ర వంటి విపత్తు స్పందన బృందాలకు సమాచారం చేరేలా



వ్యవస్థ సిద్ధంగా ఉండాలని తెలిపారు.సహాయక శిబిరాలు, ప్రజల తరలింపు, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్ఐ లు ఏ.విశ్వతేజ, పి.వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పేట్ సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం

**కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి**



మంథని, మే-16,నేటి శుభోదయ:మంథని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ బోయిన్ పేట్ ఇండిపెండెట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి హైదరాబాద్ లోని మినిస్టర్ కార్యాలయంలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి బోయిన్ పేట్ వివిధ సమస్యల పై వినతి పత్రం అందజేశారు.సమస్యల పై సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారిస్తామని హామీ అందించిన మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ శ్రీలత క్రాంతి.


## కలెక్టర్ నీ కలిసి న టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఊటు యశ్వంత్, నేతలు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 16:రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి నూతనగా ఎన్నికైన టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఊటు యశ్వంత్ కార్యదర్శి శ్రీనివాస్ రావు తో పాటు నూతన కార్యవర్గం కలెక్టర్ నీ సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో నేతలను కలెక్టర్ అభినందించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు, వైస్ ప్రెసిడెంట్ రంగయ్య శ్రీనివాసరావు గాయత్రి ,వాణి, సమంత, ఎండి గౌస్ ,వెంకటేష్, శివతేజ, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ శనీశ్వర భగవాన్ దేవాలయంలో

## తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు





రాజేంద్రనగర్,మే16(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గాన్సిమియా గూడలోని శ్రీ శనీశ్వర భగవాన్ దేవాలయంలో శని త్రయోదశి అమావాస్య శనీశ్వర జయంతి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శని బాధలు తొలగిపోయి.ప్రజలందరూ సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగింది.భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అని విభాగాల పై ఏర్పాటు చేసినందుకు దేవాలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,డివిజన్ సంబంధించి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు.

## ఆకట్టుకున్న బాలుడు వేసిన భరతనాట్య చిత్రలేఖనం




కొణిజర్ల, నేటి శుభోదయ ::: ప్రతిభకు వయసుతో సంబంధం లేకుండా ఓ బాలుడు భరతనాట్యం రూపంలో వేసినటువంటి చిత్రలేఖనం పలువురిని ఆకట్టుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం య ర దేశి నరసింహారావు శిరీష దంపతుల కుమారుడైన జోషిత్ వేసిన భరతనాట్యం రూపంలో మహిళ నాట్యం చేస్తున్న చిత్రలేఖనం ఎందరినో ఆకట్టుకొని అభినందనలను అందుకున్నాడు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన జోషి నలంద విద్యానికేతన్ లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో తమ



పాఠశాలలో జోషిత్ వేసినటువంటి చిత్రలేఖనం చూసినటువంటి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా చిన్న వయసులో విద్యార్థి చిత్రలేఖనం ప్రదర్శించినటువంటి తీరు పట్ల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు మిత్రులు స్నేహితులు పుర ప్రముఖుల ఆదరభిమానాలను అందుకొని దీవెనలను పొందాడు. రానున్న కాలంలో మరిన్ని చిత్రలేఖనం లు ప్రదర్శించి గొప్ప స్థాయికి రావాలని విద్యతోపాటు ప్రతిభలో కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

**మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం( నేటి శుభోదయ) ప్రతినిధి మే 16:దేశవ్యాప్తంగా శుక్రవారం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై రూ. 3 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16వ వార్డు తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తిరిగి ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ పై లీటరుకు మూడు రూపాయలు అదనంగా పెంచి, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్న రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు ఏమాత్రం పెంచబోమని ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాన నరేంద్రమోడీ మాట ఇచ్చారని, మరి ఇప్పుడు ఓట్ల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎన్నికల ముగిసి మూడు వారాలైనా కాకనే ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ పై అధిక ధరలు పెంచి దేశ ప్రజలను మోసగించడం తగదన్నారు. పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల నిత్యవసర సరుకులు పెరిగిపోయాయని వ్యక్తపరిచారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి అప్పగించిన పోలీసులు

–తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, కానిస్టేబుల్ జాషువా



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వంశీ గౌడ్ అనే వ్యక్తి తన వివో కంపెనీ వై 21 మోడల్ మొబైల్ ఫోను పోగొట్టుకోవడం జరిగింది. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశాడు.శనివారం ఇన్స్పెక్టర్ వి. జానకిరాంరెడ్డి సూచనల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ జాషువా సాంకేతిక ఆధారాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోను గుర్తించి సదరు వ్యక్తికి ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా అప్పగించారు. వెంటనే స్పందించి ఫోన్ తిరిగి వచ్చేలా చేసిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## అమావాస్య అన్నదానం మహాభాగ్యం

మార్వాడి సంఘం యువ నాయకుడు అరవింద్ మీర్జా

శని అమావాస్య,శనేశ్వర జయంతి

సందర్భంగా శనేశ్వర ఆలయంలో అన్నదానం ఏర్పాటుచేసిన అరవింద్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 16 :అమావాస్య రోజున అన్నదానం మహాభాగ్యమని మార్వాడి సంఘం యువ నాయకుడు అరవింద్ మీర్జా అన్నారు.శనివారం శంషాబాద్ మండలంలోని మదనపల్లి శ్రీ శనీశ్వర ఆలయంలో శని అమావాస్య, శనీశ్వర జయంతి సందర్భంగా మార్వాడి సంఘం యువ నాయకుడు అరవింద్ మీర్జా, మార్వాడి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ సభ్యులు మాట్లాడుతూ..అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబ సభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని,చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం నాయకులు సజ్జన్ లాల్,నిర్మల్,దేదిచ్,పవన్ శర్మ, భీమ్ కుమార్,అమిత్ శర్మ,భగవాన్,తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా కేశంపేట హనుమాన్ ఆలయంలో భక్తి సందడి



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా భక్తి పారవశ్యంతో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కిషన్ ప్రభు గీత ధర్మ ప్రచార సమితి సభ్యులు మరియు గురుబోధ రంగ దాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ హనుమాన్ చాలీసాను 45 సార్లు పారాయణం చేసి శ్రీ ఆంజనేయ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి గీతాలతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుజ్జం సంతోష్, శ్రీశైలం గుడి చైర్మన్ పిల్లి అమరేష్, వార్డు సభ్యులు హంసమ్మ నాగేష్, పోలేమోని సతీష్, ముదిరాజ్ వెంకట్ రెడ్డి, ఆదర్శ విద్యాలయం ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, హ్యాపీ సండే కిషన్ జీతో పాటు పలువురు గ్రామ పెద్దలు, మహిళా భక్తులు హాజరయ్యారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజప్రతి నెల అమావాస్య రోజున కేశంపేట హనుమాన్ టెంపుల్‌లో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి భావాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోందని భక్తులు అభిప్రాయపడ్డారు.

## మీ పార్టీకి మనుగడ లేక ప్రజల మద్దతు కోసం పాకులాడడం చూస్తే నవ్వొస్తుంది:పువ్వుల పల్లి కృష్ణారెడ్డి



రాజేంద్రనగర్,మే16(నేటి శుభోదయ): ప్రజలు మీ పార్టీ పైన నమ్మకం లేక మిమ్మలను దూరం పెట్టినందుకు ఎన్ని పాట్లు పడుతున్నారు ప్రజల మద్దతు కోసం అది చూస్తే నవ్వొస్తుందని రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి తెలిపారు.శుక్రవారం కార్తీక్ రెడ్డి,స్వామి గౌడ్,బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వాక్ ఫర్ వాటర్ అనే సబ్జెక్టు మీద కిస్మత్పూర్ వివేకానంద స్టాచ్ నుండి బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పాదయాత్ర నియోజకవర్గం మీద ఎటువంటి అవగాహన లేని,నాయకులు రాజకీయ లబ్ధి గురించి నాలుగేళ్లకు ఒకసారి పబ్లిక్ లోకి వచ్చి ఒక రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేసి అది కూడా కాలనీల వాసులు కాకుండా వాళ్ళ పార్టీకి సంబంధించిన ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులను పిలిపించుకొని ఈ రోడ్ షో నిర్వహించారు.పది రోజులకు ఒకసారి వాటర్ ఇవ్వడం లేదని విమర్శించారు అలాగే ఎమ్మెల్యే నాలుగు సార్లు గెలిచారు.నాలుగు రోజులు సరిగ్గా వాటర్ ఇవ్వలేదని అన్నారు వారికి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడడం జరుగుతుందన్నారు.ప్రతి కాలనీలలో మూడు రోజులకు ఒకసారి,ఓల్డ్ విలేజ్ లలో డే బై డే నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ఎప్పుడన్నా వాటర్ పైపులు డ్యామేజ్ అయినప్పుడే లేదా వాల్స్ రిపేర్ లేక మోటార్స్ కాలిపోయినప్పుడే ఇతర కరెంటు ఇబ్బందులు ఏమైనా ఏర్పడినప్పుడు ఒకటి లేదా రెండు రోజులు డిలే జరుగుతాయి అంతకు తప్ప వాటర్ ఎప్పటికప్పుడు వచ్చేలా ఎమ్మెల్యే కూడా హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు స్థానిక నాయకులతో కలిపి ఇన్స్ట్రక్షన్ ఇవ్వడం జరిగింది.స్థానిక నాయకులకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే చెప్పడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో వాటర్ సమస్య రావద్దని 10 ఏళ్ల కిందనే ఎంతో ఫైట్ చేసి నీళ్లు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దే అన్నారు.ఇక్కడున్న ప్రజలకు అందరికీ తెలుసు స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ ఇబ్బంది ఉన్న సరిదిద్దుకుంటూ ప్రజాసేవ చేస్తున్నారని,అందరికీ తెలుసు కాని బీఆర్ఎస్ నాయకుల పబ్లిక్ సిటీ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించొద్దని హెచ్చరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ దాస్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి,మాజీ మేయర్ మహేందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్,సురేష్ గౌడ్,మాజీ యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండల రైతులకు విజ్ఞప్తి

– ముందస్తుగా పత్తి విత్తనాలు వేసుకోవద్దు

సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



తల్లాడ, నేటి శుభోదయ ::: శనివారం మండలంలోని నారాయణ పురం రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం, స్థిరమైన వర్షపాతం నమోదై భూమిలో తగిన తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు విత్తడం శ్రేయస్కరం.పత్తి విత్తనాల మొలకకు నేలలో సరిపడ తేమ, అనుకూల ఉష్ణోగ్రతలు అత్యంత అవసరం. సాధారణంగా పత్తి విత్తనాలు మంచి మొలక ఇవ్వాలంటే నేలలో కనీసం 60--70 శాతం తేమ ఉండాలి. అలాగే నేల ఉష్ణోగ్రత సుమారు 18డిగ్రీ నుండి 30డిగ్రీ మధ్య ఉండటం అనుకూలం. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండటం, వర్షాలు స్థిరంగా లేకపోవడం వల్ల నేలలో తేమ నిల్వ ఉండడం లేదు.స్వల్ప వర్షం పడిన వెంటనే విత్తనాలు విత్తితే మొదట మొలక వచ్చినా, తరువాత తేమ అందక మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని వ్యవసాయ శాస్త్రంలో "మాయిశ్చర్ స్ట్రెస్" అంటారు. ఈ పరిస్థితుల్లో వేర్ల పెరుగుదల దెబ్బతిని మొక్క బలహీన పడుతుంది. తిరిగి విత్తాల్సిన పరిస్థితి రావడంతో రైతులకు అదనపు ఖర్చు భారం పడుతుంది.అదేవిధంగా ముందస్తు విత్తనం వల్ల పంట ప్రారంభ దశలోనే అధిక ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణానికి గురవుతుంది. దీని ప్రభావంతో ఆకుల పెరుగుదల తగ్గి, మొక్కల శారీరక క్రియలు మందగిస్తాయి. ముఖ్యంగా పత్తిలో ప్రారంభ దశలో వర్షాభావం ఉంటే పూత, కాయల ఏర్పాటుపై ప్రతికూల ప్రభావం పడుతుంది.ముందస్తు సాగు వల్ల పురుగులు, తెగుళ్ల ముప్పు కూడా అధికమవుతుంది. ముఖ్యంగా జాసిడ్స్, తామర పురుగు, తెల్లదోమ వంటి పీల్చే పురుగులు పొడి వాతావరణంలో వేగంగా వ్యాపిస్తాయి. బలహీనమైన మొక్కలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉండి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది.పత్తి సాగుకు అనువైన పరిస్థితులు ఏర్పడాలంటే కనీసం 75--100 మిల్లీమీటర్ల మేర సమగ్ర వర్షపాతం నమోదై, భూమిలో తగిన తేమ నిల్వ ఉండాలి. రైతులు వాతావరణ సూచనలు, వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయాల సూచనలను పాటిస్తూ సరైన సమయంలోనే విత్తనాలు విత్తాలి.అలాగే ధృవీకరించిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచి కొనుగోలు చేయాలి. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలి.రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సరైన సమయంలో సాగు ప్రారంభిస్తేనే అధిక దిగుబడులు, మెరుగైన లాభాలు పొందగలరు.హెచ్ టి పత్తి సాగు నిషేధం. హెచ్ టి పత్తి విత్తనాలు మన దదేశంలో (జిఈఏసి) అనుమతి లేదు.హెచ్ టి పత్తి విత్తనాలు ఉత్పత్తి ,విత్తనం,సాగు విత్తన చట్టం 1966విత్తన నియమావళి 1968విత్తన నియంత్రణ ఉత్తర్వులు 1963పర్యావరణ రక్షణ చట్టం1986పర్యావరణ రక్షణ నియమావళి 1989ప్రకారం నేరం అవసరమైతే పిడి చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటారుఅనుమానం ఉన్న చోట వ్యవసాయ అధికారులు పత్తి విత్తనాలు ,పతి పంట ఆకుల నమూన సేకరించి ల్యాబ్ లకు పంపుతారు. ఆ నమూనాలలో హెచ్ టి జీన్స్ ఉన్నట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు అమ్మిన కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.మండలంలో ఎక్కడైనా లైసెన్స్ లేకుండా నకిలీ పత్తి విత్తనాలు హెచ్ టి పత్తి విత్తనాలు అమ్మినసరఫరా చేసిన సమాచారం ఉంటే, మండల వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియ చేయండి. కావున రైతుసోదరలు ఇటువంటి విత్తనాలు సాగు చేసి మోసపోకూడదని మనవిఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం డి తాజుద్దీన్ ఏఈఓ కైసర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గొడుగునూరి లక్ష్మిరెడ్డివేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఎరమల ముత్తిరెడ్డి ఎరమల అచ్చి రెడ్డితల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డివేమిరెడ్డి సీతారామిరెడ్డి, ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో గృహ నిర్మాణాల కార్మికుల కార్యవర్గ కమిటీ ఎన్నిక

మేస్త్రి అసోసియేషన్ అధ్యక్షుడిగా తవిటి నరసింహ ముదిరాజ్.

గౌరవ అధ్యక్షుడిగా మెుర్రి ఐలయ్య.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 16:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గృహ నిర్మాణాల కార్మికుల సమావేశం కంఠమహేశ్వర దే వాలయంలో జరిగింది ఈసమావేశానికి గృహనిర్మాణం చేసే మేస్త్రీలు సెంట్రింగ్ కార్మికులు పెయిం టర్ కార్మికులు ఎలక్ట్రిక్ ప్లంబర్ కార్మికులు హాజరు అయినారు ఈసమావేశంలో ఆరుట్ల గ్రామ మే స్త్రి అసోసియేషన్ కార్యవర్గ కమిటీ ఎన్నిక జరిగింది మేస్త్రి అసోసియేషన్ అధ్యక్షుడిగా తవిటి నర సింహ ముదిరాజ్ గౌరవ అధ్యక్షుడిగా మెుర్రి ఐలయ్యను ఎన్నుకున్నారు సందర్భంగా నూతనంగా ఎన్నికైన నరసింహ ముదిరాజ్ ఐలయ్య మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో గృహనిర్మాణ కార్మికులం అందరం ఐక్యంగా ఉండి ఏఒక్క కార్మికునికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉండాలి అని అన్నా రుఆరుట్ల గ్రామ మేస్త్రి అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గం అధ్యక్షుడిగా తవిటి నరసింహ ముదిరాజ్ గౌరవ అధ్యక్షుడిగా మెుర్రి ఐలయ్య ఉపాధ్యక్షులుగా కొండూరు శేఖర్ కోరే బాబు కోశా ధికారిగా బుట్టి కృష్ణ ముదిరాజ్ సహాయ కార్యదర్శిగా అనుపాటి యాదయ్య ప్రచార కార్యదర్శు లుగా ఆడెపు మారేష్ పంబాల శివకుమార్ మంద మైపాల్ రెడ్డి శ్రీకాంత్ సలహాదారులుగా జోగు పాపయ్య గొరిగే పాండు పంది వెంకటయ్య కొండి శంకరయ్య ఆడెపు రమేష్ ఎన్నిక అయ్యా రు ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మేస్త్రి అసోసియేషన్ కార్యవర్గకమిటీ సభ్యులను ఘనంగా సన్మానించిన గృహనిర్మాణ కార్మికులు ఈ కార్యక్రమంలో మేస్త్రీలు కార్మికులు పెద్దఎత్తునపాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడిన నలుగురు యువకులను రిహబిలేటేషన్ సెంటర్ కు తరలించిన భద్రాచలం పోలీసులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 16,( నేటి శుభోదయ),జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం పట్టణంలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై,సేవించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా చేపట్టిన తనిఖీలలో నలుగురు యువకులకు పాజిటివ్ రాగా,వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భద్రాచలం పట్టణంలో గల దక్షత సొసైటీ జిల్లా మత్తు పదార్థాల వ్యసన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.ఇకపై భద్రాచలం పట్టణంలో విస్తృతంగా మత్తుపదార్థాలు సేవించే వారిపై గంజాయి కిట్స్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.ఎవరైనా గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కూడా వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.


## ఇందిరమ్మ ఇళ్ళ పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపుపై కలెక్టర్ సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 16 నేటి శుభోదయ :ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతి,రెండు పడక గదుల కేటాయింపుపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో శనివారం సమీక్ష జరిపారు.ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట,వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని వెంటనే లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు.ఈ ప్రక్రియ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని గడువు విధించారు.ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు.ఇప్పటికే ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారుల ఫోటో,పూర్తి వివరాలతో జియో ట్యాగింగ్ సహా సత్వరమే సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు.రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు లాటరీ విధానం ద్వారా లబ్దిదారులను ఖరారు చేయాలని,వీడియోగ్రఫీ మధ్యన జిల్లా అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.అన్ని చోట్ల ఈ నెలాఖరు లోపు డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,డీ.ఆర్.ఓ గీత,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,డీ.ఆర్.డీ.ఓ సాయన్న,హౌసింగ్ పీ.డీ గంగాధర్,ఎ.ఈ నివర్తి తదితరులు పాల్గొన్నారు.

## బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఆర్టిజన్ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి – బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు



గజ్వేల్, 16 మే 2026 : నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన మరాఠీ కృష్ణమూర్తిని గజ్వేల్‌లోని వారి నివాసంలో పలువురు నాయకులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేయాలి. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో బీఎంఎస్ కీలక పాత్ర పోషిస్తోంది. నూతన రాష్ట్ర కమిటీ కార్మికుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలి" అని అన్నారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంఘ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మరాఠీ కృష్ణమూర్తికి కప్పర ప్రసాదరావు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శీను, జిల్లా ఉపాధ్యక్షులు బాలు భూపతి రాజు, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు, రాష్ట్ర నాయకులు సిద్ధల రవి, బైరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైబ్రాయిడ్స్‌తో రక్తహీనత.. నిర్లక్ష్యం వద్దు

- అపోలో ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఫైబ్రాయిడ్స్ సదస్సు




హైదరాబాద్, మే 16: అధిక రుతుస్రావం సాధారణ విషయం కాదని, దాని వెనుక గర్భాశయ ఫైబ్రాయిడ్స్ వంటి సమస్యలు ఉండొచ్చని వైద్య నిపుణులు హెచ్చరించారు. హైదరాబాద్‌లో శనివారం ప్రారంభమైన ఆసియన్ లీడర్‌షిప్ సమ్మిట్ ఆన్ ఫైబ్రాయిడ్స్‌లో దేశ విదేశాల నుంచి వచ్చిన 350 మందికిపైగా గైనకాలజీ నిపుణులు పాల్గొన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, ఫైబ్రాయిడ్స్ తొందరగా గుర్తించడం, ఆధునిక చికిత్సలపై ఈ సమావేశంలో చర్చించారు.సదస్సును ప్రారంభించిన అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలంగా అధిక రుతుస్రావం, అలసట, రక్తహీనతతో బాధపడుతున్నా చాలామంది దానిని సాధారణంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో 15--49 ఏళ్ల మహిళల్లో సుమారు 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని-5 గణాంకాలు సూచిస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రూమా సిన్హా సీనియర్ కన్సల్టెంట్ గైనెకోలాజిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో రోబోటిక్ సర్జరీ, లాపరోస్కోపీ, హిస్టెరోస్కోపీ, ఆధారిత ఇమేజింగ్, గర్భాశయాన్ని కాపాడే చికిత్సా విధానాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. ఫైబ్రాయిడ్స్ ఉన్న మహిళలకు గర్భాశయం తొలగింపు మాత్రమే మార్గం కాదని, హిస్టరెక్టమీతో పాటు మయోమెక్టమీ వంటి ప్రత్యామ్నాయాలపై కూడా మహిళలకు అవగాహన కల్పించాలని నిపుణులు సూచించారు.సదస్సులో భాగంగా ఆదివారం 'రెడ్ స్ట్రెంగ్త్ వాక్' నిర్వహించి అధిక రుతుస్రావం, రక్తహీనతపై మహిళల్లో అవగాహన కలిపించారు .

## పవర్ ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘాలు ముందుండాలి

డాక్టర్ నరేష్ బాబు



గజ్వేల్, 16 మే 2026 : నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మరాఠీ కృష్ణమూర్తిని గజ్వేల్‌లోని వారి నివాసంలో పలువురు నాయకులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ, "పవర్ ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘాలు ముందుండాలి. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో బీఎంఎస్ కీలక పాత్ర పోషిస్తోంది. నూతన రాష్ట్ర కమిటీ కార్మికుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలి" అని అన్నారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంఘ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాసులు మరాఠీ కృష్ణమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, బీడీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంది కొండల్ రెడ్డి, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భీమా జువెల్స్‌లో ఘనంగా కార్డియో అవగాహన కార్యక్రమం

**గుండె ఆరోగ్యంపై భీమా జువెల్స్ సిబ్బందికి అవగాహన కల్పించిన వైద్య నిపుణులు**

**సిబ్బందికి గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య నిపుణులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం భీమా జువెల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డియో అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై సిబ్బందికి సూచనలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగరంలో గల నెహ్రూ నగర్ లో గల శ్రీ చక్ర హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ లవకుమార్ హాజరై గుండె ఆరోగ్య పరిరక్షణపై కీలక సూచనలు చేశారు. ఆయనతో పాటు హాస్పిటల్ వైద్య బృందం భీమా జువెల్స్ సిబ్బందికి ప్రత్యేక గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, షుగర్, గుండె స్పందన వంటి ప్రాథమిక పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లవకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, అధిక ఒత్తిడి, అసమయ భోజనం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో గుండె సంబంధిత వ్యాధులు యువతలో కూడా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమా జువెల్స్ బ్రాంచ్ మేనేజర్ మోహన కృష్ణ, డిపార్ట్‌మెంట్ మేనేజర్ లింగస్వామి, హెచ్‌ఆర్ మహేశ్వరి, శివ, వంశీ, కావేరి, మానస, అను, సింధు, అనురాధ, శివ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన వైద్య బృందానికి, పాల్గొన్న అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం సిగ్గుచేటు

**-సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు డిమాండ్**

**-చాతగాని బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలి**

**-సామాన్య పేద ప్రజలను నడ్డి విరచడానికి ధరలు పెంచారు.**

**-సామ్రాజ్యవాద దేశాలతో చేతులు కలపడం పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 16:ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలు పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్నారు. మళ్ళీ పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత మోడీ చమురు సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. దేశ ప్రజలకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ తక్కువగా వాడుకోవాలని మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. యుద్ధం పేరుతో ప్రజలపై బారాలు మోపడం సరైనది కాదు. యుద్ధానికి కారణమైన అమెరికా ప్రయోజనాల కోసం మోడీ తన విదేశీ పర్యటన చేస్తున్నారని అన్నారు. ఒకపక్క రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు అధికారులు కల్పించలేదు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ధరలు పెంచడంలో ఉన్న చిత్తశుద్ధి వేతనాలు పెరగడంలో ఎందుకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, సీనియర్ నాయకులు వెంకటేష్, చీమల ముసలయ్య, వీరేష్, స్వప్న, యాదగిరి, ప్రభుదాస్, నిట్టు నరసింహ,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులలో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న బాల భవన్

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 16 నేటి శుభోదయ :చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ,వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు బాల భవన్ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రశంసించారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బాల భవన్ లో శనివారం "కళా వైభవం - కలర్స్ ఆఫ్ చైల్డ్ హుడ్" కార్యక్రమాన్ని నిర్వహించారు.నగర మేయర్ ఉమారాణి,కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.బాల భవన్ లో శిక్షణ పొందుతున్న బాలబాలికలు తమ సృజనను చాటుతూ అందంగా ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన కళాకృతులు,ఎంతో హృద్యంగా గీసిన కళాకృతులను ఆసక్తితో తిలకించారు.చక్కటి పెయింటింగ్స్ గీసిన 7వ తరగతి విద్యార్థి సాయి రుధిర్ కళా నైపుణ్యాన్ని కలెక్టర్ మెచ్చుకుంటూ,చిన్నారికి బహుమతిని అందించి ప్రోత్సహించారు.పేరిణి,కోలాటం నృత్యాలతో అలరింపజేసిన చిన్నారులను,వెంట్రిలాక్విజంతో ఆకట్టుకున్న జాదూ యుగంధర్ రంగనాథ్ ను సైతం కలెక్టర్ ప్రశంసించారు.ప్రస్తుత వేసవి శిక్షణ తరగతులలో బాల భవన్ లో 720 మంది చిన్నారులకు ప్రవేశాలు కల్పించగా,వారికి శాస్త్రీయ సంగీతం,నృత్యం, మిమిక్రీ, కర్రసాము, డ్రాయింగ్, యోగా, మ్యాజిక్ తదితర 30 అంశాలలో అందిస్తున్న అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి నిర్వాహకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.సభా వేదిక దిగి కలెక్టర్ చిన్నారుల మధ్యకు వెళ్లి వారికి ఆయా అంశాలపై ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు.చిన్నారులు అందరికీ చాక్లెట్లు పంచుతూ,ప్రతిభ చాటిన బాలబాలికలకు బహుమతులు అందించారు.బాలభవన్ ద్వారా చక్కటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అభినందించారు.చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను బాల భవన్ లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ ద్వారా పిల్లల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని,వారికి ఇష్టమైన అంశాలలో తర్ఫీదు ఇవ్వడం వల్ల నైపుణ్యాలు మరింతగా మెరుగవుతాయని అన్నారు.వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని,ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని,తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చిన్నారులకు ఉద్బోధించారు.నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ....నేటి చదువులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటున్నాయని అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో బాల భవన్ ద్వారా అందిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలు చిన్నారులకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తూ,వారిలో సృజనాత్మకతను,నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు.ఈ తరహా అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్,బాల భవన్ సూపరింటెండెంట్ ఉమాబాల,మాజీ పర్యవేక్షకుడు ప్రభాకర్,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.








## ఖమ్మం నగరంలో బిఆర్ ఎస్ కు పూర్వ వైభవం

**: పగడాల నాగరాజు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో రానున్న కార్పోరేషన్ ఎన్నికల నాటికి బిఆర్ ఎస్ పూర్వ వైభవం చాటుతోంది అని బిఆర్ ఎస్ ఖమ్మం మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం తెలంగాణ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్, మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్‌చార్జిగా విచ్చేసిన తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖమ్మం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుమేరకు తెలంగాణ భవన్‌లో ఖమ్మం టూ టౌన్ క్లస్టర్‌కు సంబంధించి ఇన్‌చార్జిలుగా నియమించబడిన ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళి, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, తాజుద్దీన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పీఏ కిరణ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్టీ సూచనల మేరకు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి బూత్‌కు ఆండ్రాయిడ్ ఫోన్లు కలిగిన ఇద్దరు చొప్పున క్రియాశీలక నాయకులను నియమించి వారి వివరాలను పార్టీకి అందజేయాలని సూచించారు. ఈ నెల 20 లేదా 21 తేదీల్లో ఖమ్మం నియోజకవర్గంలోని 355 బూత్‌లకు సంబంధించి బూత్‌కు ఇద్దరు చొప్పున సుమారు 725 మంది కార్యకర్తలతో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఇంటింటికి తిరిగి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుర్రి వెంకట్, మచ్చ నరేందర్, బుర్రి వినయ్, ఊటుకూరు రవికాంత్, నాయకులు మన్నే వెంకటరమణ, లింగనబోయిన సతీష్, పాల నాగేశ్వరావు, మల్లికార్జున్, దొడ్డా శ్రీను, సూత్రాల శ్రీను, చంద్రకాని శ్రీను, ప్రభు చక్రవర్తి, చిన్నబోయిన ఉదయ్ కుమార్, ఆఫ్జల్ పాషా, సైదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ గ్రామంలో డెంగ్యూ అవగాహన కార్యక్రమం



జగదేవ్ పూర్, 16 మే 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : జగదేవ్ పూర్ మండలం గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. తిమ్మాపూర్ గ్రామంలో డెంగ్యూ అవగాహన "ఆక్ట్ యూనిట్ , ఎలిమినెట్ డెంగ్యూ " అనే నినాదంతో ప్రజలకు డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. గత సంవత్సరంలో తిమ్మాపురం గ్రామంలో విష జ్వరాలు రావడం జరిగింది అలాంటి పరిస్థితిని మళ్లీ పునరావృతం కాకుండా గ్రామ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు గ్రామంలోని పలు ఇండ్లలో నిలువ ఉన్న నీటిని పారబోయడం జరిగింది మురుగు వాటర్ బయట నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు, డాక్టర్ రాజశేఖర్, మెడికల్ ఆఫీసర్ ఫాతిమా, సూపర్వైజర్ ఏఎన్ఎం రజిత, ఆశ ఉమా రాణి, ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, వార్డ్ నంబర్స్ కొంతం రామచంద్రం, పోసాన్ పల్లి కిష్టయ్య, వీరభరితని కుమార్, గ్రామస్తులు గుండ్రు ఉప్పలయ్య, పోసాన్ పల్లి నర్సింగం, కొంతం కిష్టయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం రహత్ స్కీం పైన వర్క్ షాప్ నిర్వహణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 16 నేటి శుభోదయ :కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొదలవుతున్న పీఎం రాహత్ స్కీం మీద శనివారం నిజామాబాద్ లో గల ఐ ఎం ఏ మీటింగ్ హాల్ లో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గల ఆరోగ్యశ్రీ ఉన్న ఆసుపత్రుల యాజమాన్యలకి,డాక్టర్ లకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశంలో ఏ సి పి మస్తాన్ అలీ,డి ఎం హెచ్ ఓ రాజశ్రీ మాట్లాడుతూ....ఇట్టి స్కీములో ప్రతి ఆక్సిడెంట్ బాధితులకు కేంద్ర ప్రభుత్వం నుండి 1,50,000 వరకు లేదా ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స ఉంటుందని జిల్లాలో ఆరోగ్యశ్రీ గల 38 ఆసుపత్రుల సహకారం ఉండాలని వారు ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఉండాలని బాధితులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపినారు.ఈ వర్క్ షాప్ లో ట్రైనింగ్ ఇచ్చిన ఈదార్ మేనేజర్ వర్షా నిహంత్ మాట్లాడుతూ..తొందరగానే మన జిల్లాలో ఈ స్కీం మొదలవుతుందని ఇట్టి స్కీములో పోలీసు,హెల్త్ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో పని చేయవలసి ఉంటుందని తెలిపినారు.అదేవిధంగా స్కీము అన్ని శాఖల సహకారం తోనే ముందుకు వెళుతుందని,ఇట్టి విషయంలో టెక్నికల్ గా సహాయం చేయడానికి ఎన్ ఐ సి విభాగం ముందు వుంటుంది అని జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి మధు తెలిపినారు,ఐ ఎం ఏ జిల్లా ప్రెసిడెంట్ డా విశాల్,జిల్లా సెక్రటరీ సృజన్,జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ శశాంక్ రెడ్డి,వివిధ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.



## నార్సింగి డివిజన్లో వాక్ ఫర్ వాటర్ పరిష్కరించాలని పాదయాత్ర:కార్తీక్ రెడ్డి.



రాజేంద్రనగర్,మే 16(నేటి శుభోదయ):నార్సింగి డివిజన్లో దిన దినం భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గి పోవడం,జలమండలి ద్వారా పైప్ లైన్ ద్వారా తాగునీటి సరఫరా చేయక పోవడంతో ప్రజలకు ఇబ్బందులు కు గురవుతున్న నేపథ్యంలో అధికారుల అలసత్వం పై స్థానిక ఎమ్మెల్యే చేతకానితనం వల్ల బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వంలో "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమము నార్సింగిలో శాంతి యుత "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అడుగడుగునా కాలనీ ప్రజలు అపార్ట్మెంట్ ప్రజలు జేజేలు పలుకుతూ కార్తీక్ రెడ్డికి హారతులు పట్టారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..నీరు మన దైనందిన జీవితానికి అత్యంత అవసరమైన వనరు.నీరు లేకుండా జీవనం అసాధ్యం అని అన్నారు.జలమండలి అధికారుల స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలని నీటి బిల్లులు అధికంగా వసూలు చేయడం భావ్యం కాదని అన్నారు.కూతవేటు దూరములో రెండు జలాశయాలు హిమాయత్ సాగర్,గండిపేట ఉన్న కూడా ప్రజలకు తాగు నీటిని సరఫరా చేయలేని దౌర్భాగ్య పరిస్థితి రాజేంద్రనగర్ నియోజకవర్గములో నెలకొందని,రాజేంద్రనగర్ శాసనసభ్యులు నాలుగు సార్లు గెలిచినా కూడా నీటి సమస్యను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి చేతగాని ఎమ్మెల్యే అవసరమా ప్రజలకు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నార్సింగి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు రాము యాదవ్ ,గుమ్మడి కుమార్ , మైసి రెడ్డి ,రఘు యాదవ్ ,కొంపల్లి జగదీష్ , రాజేష్,గురుస్వామి,అశోక్ కుమార్,సంతోష్,నాని,రామక్రిష్ణ,ఆప్కో రాజు,సురేష్,రవీందర్ యాదవ్,నాని, రామకృష్ణబిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

**విద్యార్థి సాత్విక్ ను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 16 నేటి శుభోదయ :ఒలంపియాడ్ సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి విద్యార్థి పాఠశాల విద్యతో పాటు ఇతర సబ్జెక్టుల విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అలాగే క్రీడల్లోనూ తర్ఫీదు పొందాలని సూచించారు.వేసవి సెలవులను వృధా చేయకుండా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో శిక్షణ పొందాలన్నారు.పేద విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి సాత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందన్నారు.

## జై కార్మిక జై జై కార్మికుల నాయకత్వం వర్ధిల్లాలి

**కార్మికుల చట్టాల గురించి కార్మికుల అవగాహన.**



రాజేంద్ర నగర్,మే 16(నేటి శుభోదయ):అమావాస్య రోజు కార్మికుల శ్రేయస్సు కోసమై కార్మికుల ప్రయోజనాల కోసం చింతల్ మెట్ ఆఫీసులో చర్చించడం జరిగింది.కార్మికుల చట్టాల గురించి కార్మికుల అవగాహన కోసం కార్మికుల సేఫ్టీ కోసం,వారి పని విషయంలో కంపల్సరీ అగ్రిమెంటు చేయించుకుంటే మేస్త్రికి ఓనర్ కి మధ్య చాలా బాగుంటుంది ఏది జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉంటుంది కాబట్టి అందరమూ పని విషయంలో అగ్రిమెంటు కంపల్సరీ పాల్గొన్న వాళ్ళ పేర్లు అడ్వకేట్ కృపానందం గారు ముఖ్యఅతిథిగా రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, హరిబాబు, నరసింహ, శీను, యాదయ్య, మాల కొండయ్య, ఆంజనేయులు, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, మహేందర్, మురళి, ఓంకార్, శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,మత్తుపదార్థాల వినియోగదారులకు,డ్రగ్స్ కేసులలో పట్టుబడిన వారికి,రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 16 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో,నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేడు జిల్లా పోలీస్ శాఖ,ఈగల్ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమము శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో గతంలో గంజాయి,డ్రగ్స్ వినియోగం,అక్రమ రవాణా కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు,రౌడీ షీటర్లు,అనుమానితులను పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు పిలిపించి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుందని,కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు.గంజాయి,డ్రగ్స్ వినియోగం ఆరోగ్యపరంగా ప్రమాదకరమేకాకుండా చట్టపరంగా కూడా తీవ్రమైన నేరమని,ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గతంలో కేసులు నమోదైన వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకొని సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని,మళ్లీ ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాల విక్రయాలు,రవాణా,వినియోగంపై నిరంతర నిఘా కొనసాగుతుందని,విద్యాసంస్థలు,హాస్టళ్లు,పబ్లిక్ ప్రదేశాల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య,ఉపాధి,కుటుంబ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు.ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా తమ పరిసరాల్లో ఎక్కడైనా గంజాయి,డ్రగ్స్ విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు.అనంతరం ఈగల్ టీం,పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమానితులకు డ్రగ్స్ పరీక్షలు చేపట్టారు.ఈ పరీక్షల్లో కొంతమంది వ్యక్తులకు డ్రగ్స్ వినియోగం పాజిటివ్‌గా తేలడంతో వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించారు.ఈ అదనపు డీసీపీ(ఏ.ఆర్)రామ్ చంద్రరావు,నిజామాబాద్ ఏసీపి ప్రకాష్,ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,ఈగల్ టీం డీఎస్పీ ఎం.సోమనాథం,హోమ్ గార్డ్ ఏసిపి కె.దీపక్ చంద్ర,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీధర్ రెడ్డి,నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీనివాస రాజ్,సౌత్ రూరల్ సిఐ ఎన్.సురేష్ కుమార్,నార్త్ రూరల్ సీఐ బి.శ్రీనివాస్,డిచ్పల్లి సిఐ కె.వినోద్,ధర్పల్లి సిఐ బిక్షపతి,నిజామాబాద్ డివిజన్ ఎస్.హెచ్.ఓ లు,ఎస్ఐలు తదితరులు పాల్గొనడం

